జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 25, ఆగస్టు 2024

## డిజిటల్ మీడియాలో..

# జయహో "మహానాడు"







## 1,51,838 మంది మహానాడు

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్

మార్చి 1న ప్రారంభమైన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

## మా అభిమాన పాఠకుల అనుబంధానికి వందనం



సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో



బోడేపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో



జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 25, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



హైదరాబాద్‌లోని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో ఆయనను ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.



# మన్మథలీలల..

# వై'కామ' గోల!





- వైనాట్.. వై'కామ'పార్టీ?
- వై'కామ'గా మారుతున్న వైకాపా
- వైసీపీలో పెరుగుతున్న జాతిరత్నాలు
- కామాంధుల పార్టీగా మారుతుందంటూ మహిళా కార్యకర్తల కలవరం
- విజయసాయి, అవంతి, అంబటి, మాధవ్, దువ్వాడ సరసన ఎమ్మెల్సీ అనంతబాబు
- తన భార్య బిడ్డకు విజయసాయిరెడ్డే తండ్రంటూ రోడ్డెక్కిన శాంతి భర్త
- విజయసాయి డీఎన్ఏకు శాంతి భర్త డిమాండ్
- ఓ మహిళ వీడియో బెదిరింపుతో 2 కోట్లు సమర్పించుకున్న టీటీడీ మాజీ చైర్మన్
- నాటి మహిళా మంత్రితో 'సకల'కళా వల్లభ లీలలు
- వైసీపీ మహిళా నేతకు జిప్పు తీసి అంగప్రదర్శన చేసిన అనంతబాబు
- తాజా వీడియో వైరల్‌తో తలపట్టుకున్న వైకాపా నేతలు
- వైసీపీ మహిళా నేత హానీ ట్రాప్‌లో అనంతబాబు?
- బెజవాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆ మహిళా నేతకు అనంతబాబు ఆర్థికసాయం
- అప్పటినుంచీ కొనసాగుతున్న బంధం
- హటాత్తుగా అనంతబాబు నగ్న ప్రదర్శన వీడియో వైరల్
- బేరం కుదరక వైసీపీ మహిళానేతనే అది విడుదల చేశారా?
- పాత వీడియోలతో జగన్‌ను ర్యాగింగ్ చేస్తున్న సోషల్‌మీడియా దళం

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఎన్నికల ముందు జగనన్న ప్రతి సభలో వైనాట్ 175?.. వైనాట్ కుప్పం అని ప్రశ్నించేవారు. కానీ ఇప్పుడు అది రివర్సయి.. వైనాట్ వై'కామ'పార్టీ? దిశగా సాగుతోంది. వైకాపా.. రాను రాను వై'కామ'పార్టీగా మారుతోందా? కామాంధులకు కేరాఫ్ అడ్రస్‌గా వైకాపా మారుతోందా? పెరుగుతున్న 'మహిళోద్ధారకుల' సంఖ్య పార్టీ మహిళా శ్రేణులకు ఇబ్బందిగా మారుతోందా? కామాంధుల పార్టీగా ముద్రపడితే మహిళలకు ఎలా చూపించాలని వైకాపేయులు మల్లగుల్లాలు పడుతున్నారా? మాజీ ఎంపి

మిగతా.. 10లో



## దివ్యదర్శనం పునఃప్రారంభమవుతుందా?

- సాధ్యసాధ్యాలను పరిశీలించిన తిరుమల ఈవో

విజయవాడ, మహానాడు: తిరుపతిలోని అలిపిరి సమీపంలో ఉన్న భూదేవి కాంప్లెక్స్ లో దివ్య దర్శనం, ఎస్ఎస్ డి టోకెన్ల జారీ కేంద్రాన్ని శనివారం

మిగతా.. 2లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి షాక్

- బఫర్ జోన్‌లో అనురాగ్ యునివర్సిటీ
- వెంకటాపురం, నాదం చెరువు బఫర్ జోన్‌లలో అనురాగ్ యూనివర్సిటీ
- కేసు నమోదు

మేడ్చల్,మహానాడు: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బఫర్ జోన్‌లో అనురాగ్ యునివర్సిటీ నిర్మించారని కేసు నమోదు అయింది.

మిగతా.. 2లో



ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తెకు

## హైకోర్టులో చుక్కెదురు

- నేహా రెడ్డి అక్రమ నిర్మాణం కూల్చివేతకు హైకోర్టు అనుమతి
- భీమిలి బీచ్ వద్ద నేహారెడ్డి అక్రమ నిర్మాణంపై హైకోర్టును ఆశ్రయించిన జనసేన నేత మూర్తి యాదవ్
- తదుపరి విచారణ సెప్టెంబర్ 11కి వాయిదా

2లో

బ్లాస్ట్ తర్వాత సహాయ చర్యల్లో

## ప్రభుత్వ వైఫల్యం



- ఏ మాత్రం సక్రమంగా స్పందించని మంత్రులు
- పరిశ్రమల్లో రక్షణ చర్యల్లోనూ అంతులేని నిర్లక్ష్యం
- అదేపనిగా గత మా ప్రభుత్వంపై విమర్శల పర్వం
- ఫార్మా బ్లాస్ట్ బాధితులకు వైయస్సార్‌సీపీ ఆర్థికంగా అండ
- మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ప్రకటన

2లో



అక్కినేని వాదన

## అబద్ధం

- ఎన్ కన్వెన్షన్‌పై స్టే లేదు
- నిర్మాణాలకు జీహెచ్ఎంసీ అనుమతి లేదు
- అవన్నీ అనధికార నిర్మాణాలే
- చట్ట ప్రకారమే ఎన్ కన్వెన్షన్ కూల్చివేశాం
- ఎఫ్‌టీఎల్లో కట్టడాలు ఉన్నందుకే కూల్చివేశాం
- చెరువును పూర్తిగా కబ్జా చేసి నిర్మాణాలు
- హైడ్రా చీఫ్ రంగనాథ్

10లో

### గుజరాత్‌లో తెలంగాణ పోలీసుల భారీ ఆపరేషన్

3లో



### ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయండి

4లో



పాకిస్తాన్‌తో చర్చించడం

## అవసరమా?



- అంబేడ్కర్ రాజ్యాంగం వద్దు.. జిన్నా రాజ్యాంగాన్ని తీసుకొచ్చే ప్రయత్నం
- రిజర్వేషన్లు తొలగిస్తామంటున్న నేషనల్ కాన్ఫరెన్స్‌తో ఎలా చేతులు కలుపుతారు?
- జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేకంగా ఓ జెండా ఉండాలన్న నేషనల్ కాన్ఫరెన్స్ హామీని కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా?
- ఉగ్రవాదులను విడుదల చేస్తామంటున్న ఎన్సీకి మద్దతుగా ఉంటారా?
- శంకరాచార్య పర్వతం పేరును మారుస్తామంటే ఎందుకు మాట్లాడటం లేదు?
- జమ్మూ కాశ్మీర్‌లో ఒంటరిగానే పోటీచేస్తాం
- జమ్మూకశ్మీర్ ఎన్నికలకు సంబంధించి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,మహానాడు: జమ్మూకశ్మీర్ ఎన్నికలకు సంబంధించి.. నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టో విడుదల అనంతరం, విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే .. మొన్న ఫారుఖ్ అబ్దుల్లా ఇంటికెళ్లి ఒప్పందం చేసుకుని వచ్చారు. నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టోలో దేశ భద్రతను ప్రశ్నించే అంశాలపై కాంగ్రెస్ ఆలోచన ఏంటి?

మిగతా.. 2లో



గాడిలో పడుతున్న

## ఉచిత ఇసుక

- సీఎం చంద్రబాబు రోజువారి సమీక్షలు.. కలెక్టర్లకు అదేశాలు
- ఇబ్బందులకు సత్వర పరిష్కారం టోల్-ఫ్రీ నంబర్ 1800-599-4599
- బుకింగ్ ప్రక్రియను లోడింగ్ కేంద్రాల నుండి వేరు చేయటంతో సత్ ఫలితాలు
- అదనపు ఛార్జీల వసూలుపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లకు అదేశాలు

విజయవాడ,మహానాడు: ముఖ్యమంత్రి చేస్తున్న రోజువారీ సమీక్షల ఫలితంగా ఉచిత ఇసుక విధానం గాడిలో పడుతోంది. క్షేత్ర స్థాయికి ఉచిత ఇసుక లక్ష్యం చేరాలన్న చంద్రబాబు నాయుడు ఆకాంక్ష సాకారం అవుతోంది. ఇసుక కోసం వేచి చూస్తున్న లారీల క్యూలు తగ్గుముఖం పడుతున్నాయి. గనుల శాఖ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తుండగా, ఒక్కొక్కటిగా సమస్యలు కనుమరుగవుతున్నాయి.

లారీల యజమానులు, మధ్యవర్తులు పేరిట వసూలు చేస్తున్న అధిక ధరలను నియంత్రిటానికి ఇసుక బుకింగ్ విధానంలో తీసుకు వచ్చిన మార్పులు బుకింగ్ కేంద్రాల వద్ద లారీల రద్దీని నివారిస్తున్నాయన్నారు. సెప్టెంబరు 11న మరింత మెరుగైన నూతన ఆన్ లైన్

మిగతా.. 2లో

### డిసెంబర్ 1నుంచి అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం

5లో



### బీజేపీ ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగాలంటే సభ్యత్వాలు ఎంతో అవసరం

8లో



రాజకీయాల్లో సత్యాసత్యాల

## నిగ్గు తేల్చే వ్యవస్థ ఉండాలి!

- జ్యుడీషియల్ అకౌంటుబిలిటీ కమిషన్ ఏర్పాటు చేయాలి

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నోరేత్తితే చాలు.... అన్నీ అసత్యాలే అంటూ తెలుగుదేశం నాయకులు, ఉపనాయకులు, మీడియా ముందు విరుచుకు పడి పోతుంటారు. అసలు నిజాలు మాట్లాడడం అంటే ఏమిటో ఆయనకు తెలియదు అని కొమ్మారెడ్డి పట్టాభి వంటి మరి కొంతమంది నేతలు చెబుతుంటారు. అయినా సరే, జగన్ ఒక్క శాతం కూడా వెనక్కి తగ్గరు. చెప్పిందే మళ్ళీ మళ్ళీ చెబుతారు. మరొకటి చెప్పడం ఆయనకు కుదరదు, మరి.

వివరాలు 10లో..



# పాకిస్తాన్‌తో చర్చించడం అవసరమా?

(మొదటి పేజీ తరువాయి..)

అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తామని.. అన్న నేషనల్ కాన్ఫరెన్స్‌ను కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా? చేతిలో రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతున్న రాహుల్ గాంధీ ఎప్పుడైనా రాజ్యాంగాన్ని చదివారో లేదో నాకు తెలియదు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో రిజర్వేషన్ల విషయంలో బీజేపీపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి.. ఇప్పుడు జమ్మూకశ్మీర్‌లో రిజర్వేషన్లు తొలగిస్తామంటున్న నేషనల్ కాన్ఫరెన్స్‌తో ఎలా చేతులు కలుపుతారు?

జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేకంగా ఓ జెండా ఉండాలన్న నేషనల్ కాన్ఫరెన్స్ హామీని కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా?

అధికారంలోకి వస్తే.. ఆర్టికల్ 370, ఆర్టికల్ 35-A తీసుకొచ్చి తద్వారా.. జమ్మూకశ్మీర్‌లో అశాంతి, ఉగ్రవాదం పెంచాలన్న నేషనల్ కాన్ఫరెన్స్ ఆలోచనకు కాంగ్రెస్ మద్దతిస్తుందా? దేశ ప్రజలకు చెప్పాలి. అంబేద్కర్ రాజ్యాంగం వద్దు, జిన్నా రాజ్యాంగాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి కాంగ్రెస్ మద్దతిస్తుందా? వీటికి రాహుల్ గాంధీ సమాధానం ఇవ్వాలి?

మేం దళితులు, బీసీలు, గిరిజనుల రిజర్వేషన్ల కోసం మేం చేస్తున్న ప్రయత్నాలకు నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. అలాంటి పార్టీకి మద్దతు ఇవ్వడం ద్వారా జమ్మూకశ్మీర్ పేదల రిజర్వేషన్లు తొలగించాలనేదే కాంగ్రెస్ ఉద్దేశమా?

ఉమెన్ కమిషన్, ఫారెస్ట్ డ్వెల్లర్స్ చట్టం, సఫాయీ కర్మచారి వంటి ఎన్నో చట్టాల ద్వారా మేం జమ్మూకశ్మీర్లో మార్పులు తీసుకొస్తే.. వాటిని తొలగించాలని ఎన్సీ చెబుతోంది. దీన్ని కాంగ్రెస్ సమర్థిస్తుందా? ఉగ్రవాదులను విడుదల చేస్తామంటున్న ఎన్సీకి మద్దతుగా ఉంటారా? కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి.

పాకిస్తాన్ తో మళ్లీ చర్చలు జరపడం, తద్వారా లోయలో మళ్లీ వేర్పాటువాదాన్ని ప్రోత్సహించాలన్న నేషనల్ కాన్ఫరెన్స్ ఆలోచనకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందా?

పాకిస్తాన్ తో 'సరిహద్దు వాణిజ్యం' పేరుతో.. జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదాన్ని పెంచాలన్న నేషనల్ కాన్ఫరెన్స్ కుట్రను కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా?

ఉగ్రవాదం, భద్రతా బలగాలపై రాళ్లు రువ్వడం వంటి కేసుల్లో ఉన్నవారి బంధువులందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం ద్వారా.. ఉగ్రవాదాన్ని, రాళ్లు రువ్వడం, రోడ్లు బంద్ చేయడం వంటి అరాచక కార్యక్రమాలకు కాంగ్రెస్ మద్దతిస్తుందా? నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో జతకట్టడం ద్వారా.. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ల వ్యతిరేక కుట్ర మరోసారి బహిర్గతమైంది. దళిత, గుజ్జర్, బకర్‌వాల్, ఇతర కొండజాతి వర్గాల రిజర్వేషన్లకు చరమగీతం పాడాలన్న నేషనల్ కాన్ఫరెన్స్ దురుద్దేశాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందా?

'శంకరాచార్య హిల్' ను 'తఖ్తే సులేమాన్'గా.. 'హరిపర్వత్' ను'కోహే మారన్'గా పేరు మార్చడాన్ని కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా? పాలనను కొందరు పాకిస్తాన్‌కు మద్దతుగా ఉండే కుటుంబాలకు కట్టబెట్టడం ద్వారా.. జమ్మూకశ్మీర్ ఆర్థిక పరిస్థితిని మళ్లీ అవినీతి, అక్రమాల్లోకి నెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా?

జమ్మూ, కశ్మీర్ లోయ మధ్య వివక్ష రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తుందా?

కశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలన్న డిమాండ్‌తో.. రాష్ట్రంలో విభజన రాజకీయాలకు బాటలు వేస్తున్న నేషనల్ కాన్ఫరెన్స్ కుట్రలు, కుతంత్రాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందా?

370ని రద్దు చేసిన తర్వాత మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్లో అభివృద్ధి జరుగుతోంది, అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ రాష్ట్రాన్ని వెనక్కు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. జమ్మూ కాశ్మీర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. రానున్న ఎన్నికలు మీ అభివృద్ధిని కొనసాగించే ఎన్నికలు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

పాకిస్తాన్ తో చర్చించడం అవసరమా? ఉగ్రవాదులను మన దేశంలోకి విధ్వంసానికి కారణమవుతున్న పాకిస్తాన్ తో చర్చలు అవసరమా? ఇలాంటి ఆలోచనలు చేయడం సరైందేనా అనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు చెప్పాలి.

నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను సమర్థిస్తారా?

పశ్చిమబెంగాల్‌లో యువ డాక్టర్ పై హత్యాచారం జరిగితే రాహుల్ ఎందుకు మాట్లాడరు?

ఔరంగజేబ్ రోడ్డు పేరు మారిస్తే..దేశమంతా ఆందోళనలు చేసిన స్వయం ప్రకటిత మేధావులు .. జమ్మూకశ్మీర్లో పవిత్రమైన శంకరాచార్య పర్వతం పేరును మారుస్తామంటే ఎందుకు మాట్లాడటం లేదు?

బీజేపీ జమ్మూ కాశ్మీర్ లో ఒంటరిగానే పోటీచేస్తాం. పార్టీ నిర్ణయించిన సీట్లలో పోటీచేస్తాం.

# బ్లాస్ట్ తర్వాత సహాయ చర్యల్లో ప్రభుత్వ వైఫల్యం

విశాఖపట్నం,మహానాడు:

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని, ఎసైన్షియా ఫార్మాలో బ్లాస్ట్ బాధితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్థికంగా అండగా నిలవనుందని శాసన మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాకు రూ.5 లక్షల చొప్పున, గాయపడి, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరికి లక్ష చొప్పున పార్టీ నుంచి సహాయం చేస్తామని ఆయన వెల్లడించారు. ఎక్కడికక్కడ పార్టీ నాయకులు స్వయంగా ఆ సహాయాన్ని బాధితులకు అందజేస్తారని, ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ నిర్దేశించారని ఆయన తెలిపారు.

బ్లాస్ట్ ఘటన తర్వాత సహాయ చర్యల్లో ప్రభుత్వం విఫలమైందన్న మండలి విపక్షనేత, మంత్రులెవరూ సక్రమంగా స్పందించలేదని వెల్లడించారు. పరిశ్రమల్లో రక్షణ చర్యల్లోనూ అంతులేని నిర్లక్ష్యం చూపుతున్నారన్న ఆయన, ఎంతసేపూ గత తమ ప్రభుత్వంపై నిందలు మోపడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తోందని ఆక్షేపించారు.

ఎక్కడైనా ఇలాంటి దుర్ఘటన జరిగినప్పుడు, అక్కడికి వచ్చే ప్రభుత్వ పెద్దలు, వెంటనే ఏమేం చేశారు?. బాధితులను ఎలా ఆదుకున్నారు?. భవిష్యత్తులో మళ్లీ జరగకుండా ఏ జాగ్రత్తలు తీసుకుంటారో చెబుతారని బొత్స గుర్తు చేశారు. కానీ, ఇక్కడికి వచ్చిన ప్రభుత్వ పెద్దలు, అసలు విషయాన్ని పక్కనపెట్టి ఏదేదో మాట్లాడుతున్నారన్న ఆయన, ప్రభుత్వంలో ఉన్న వారు బాధ్యతతో మాట్లాడాలని స్పష్టం చేశారు.

బుధవారం మధ్యాహ్నం 2.30 కు ప్రమాదం జరిగితే, మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను మర్నాడు విశాఖకు తీసుకొచ్చారని గుర్తు చేసిన ఆయన, ఘటన తర్వాత, కనీసం కార్మికుల కుటుంబాలకు సమాచారం కూడా ఇవ్వలేదని, చాలా మంది తాము టీవీలో చూసి వచ్చామని బాధితుల కుటుంబాల వారు చెప్పారని తెలిపారు.

తమ ప్రభుత్వ హయాంలో ఇదే విశాఖలో ఎల్జీ పాలిమర్స్‌లో గ్యాస్ లీకేజీ ప్రమాదం జరిగితే, తామెంత వేగంగా స్పందించామన్నది అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ వివరించారు.

'మా హయాంలో ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటన తెల్లవారుజామున జరిగితే, ఉదయానికల్లా పలువురు మంత్రులు అంతా, నాతో సహా తరలి వచ్చాం. మధ్యాహ్నానికల్లా స్వయంగా సీఎంగారు కూడా వచ్చారు. ఇది వాస్తవం కాదా? పైగా అప్పుడు కరోనా విజృంభిస్తోంది. అయినా కూడా మేమెవ్వరం వెనక్కు తగ్గలేదు. ఎందుకంటే అది మా బాధ్యతగా భావించాం' అని మండలి విపక్షనేత స్పష్టం చేశారు.

అదే, ఇప్పుడు ప్రభుత్వ పెద్దలు సంబంధం లేని విషయాలు మాట్లాడుతూ, తమపై నిందలు వేస్తున్నారని, ఇప్పుడు ఈ ప్రమాదాలకు కారణం తామే అని ఆరోపిస్తున్నారని ఆక్షేపించారు. దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్న బొత్స, ఇప్పుడు సీఎస్‌గా ఉన్న అధికారి నేతృత్వంలో ఆరోజు కమిటీ ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో భద్రత గురించి నివేదిక తీసుకున్నామని, ఆ మేరకు పరిశ్రమల్లో సెక్యూరిటీ ప్రొటోకాల్ రూపొందించి, జీఓ కూడా ఇచ్చామని గుర్తు చేశారు.

ఇప్పుడు కూడా తాము బాధ్యతాయుతంగా వ్యవహరించామన్న ఆయన, ప్రమాదం విషయం తెలియగానే, పార్టీ నేతలంతా తరలి వచ్చామని, చివరకు మార్చురీ వద్దకు కూడా పోయామని, అక్కడ మృతుల కుటుంబాల వారిని కలుసుకున్నామని చెప్పారు. కానీ, ప్రభుత్వం మాత్రం ఒక్క పని కూడా చేయలేదన్న మండలి విపక్షనేత, కనీసం కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేయలేదని చెప్పారు.

తమ హయాంలో ఎల్జీ పాలిమర్స్‌లో గ్యాస్ లీక్ అయితే, తాము ఎంత వేగంగా స్పందించామో అందరికీ తెలుసని, అంతకు ముందు ఎన్నడూ లేని విధంగా కోటి రూపాయల చొప్పున పరిహారం ఇచ్చామని గుర్తు చేశారు. వెంటనే రూ.30 కోట్లు ప్రభుత్వం నుంచి ఇచ్చి, ఆ తర్వాత కంపెనీ నుంచి రీయింబర్స్ చేశామని తెలిపారు.

అదే ఇక్కడ, ఫ్యాక్టరీ యాజమాన్యం కనిపించడం లేదని అంటున్నారని, ఇంత కంటే దౌర్భాగ్యం ఉంటుందా? అని.. వారు ఎక్కడున్నా తీసుకురావాలని, పరిహారం వసూలు చేయాలని మండలి విపక్షనేత తేల్చి చెప్పారు. ప్రభుత్వం ఆ దిశలో పని చేస్తున్నట్లు కనిపించలేదు కాబట్టే, బాధితులను వెంటనే ఆదుకోకపోతే, ధర్నా చేస్తామని, తాను కూడా వచ్చి కూర్చుంటానని జగన్‌గారు ప్రకటించారని బొత్స సత్యనారాయణ వెల్లడించారు.

4 రోజుల క్రితం ఎచ్చెర్లలో తమ పార్టీ కార్యకర్త ప్రసాద్‌పై అధికార పక్షం వారు దాడి చేయగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న (శుక్రవారం) చనిపోయాడని బొత్స సత్యనారాయణ తెలిపారు. ఇకనైనా ఇలాంటివి ఆపాలని, ఇలాంటి వాటిని సభ్య సమాజం అంగీకరించదని ఆయన స్పష్టం చేశారు. ఈ దాడితో ప్రమేయం ఉన్న వారందరిపై హత్య కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆనారోగ్యం కారణంగా కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ నేత జిట్టా బాలకృష్ణా రెడ్డిని యశోద హాస్పిటల్లో పరామర్శించిన కేటీఆర్



# ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తెకు హైకోర్టులో చుక్కెదురు

విజయవాడ,మహానాడు:

వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె పెనకా నేహారెడ్డికి హైకోర్టులో బిగ్ షాక్ తగిలింది. విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో సీఆర్ జడ్ (కోస్టల్ రెగ్యులేషన్ జోన్) నిబంధనలను ఉల్లంఘించి నేహారెడ్డి ఏర్పాటు చేసిన కాంక్రీట్ ప్రహరీగోడ విషయంలో చర్యలు తీసుకోవడానికి జీవీఎంసీ అధికారులకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. కూల్చివేత విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరిస్తూ స్థాయి నివేదికను సమర్పించాలని తెలిపింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 11వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

భీమిలి బీచ్ సమీపంలో శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. శుక్రవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరపున న్యాయవాది పొన్నాడ శ్రీవ్యాస్ వాదనలు వినిపించారు. నిర్మాణాల కూల్చివేతకు జీవీఎంసీ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారని, అయితే ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ నేహారెడ్డి హైకోర్టు సింగిల్ జడ్జి వద్ద పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు.

ఈ పిటిషన్ పై సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదని ధర్మాసనానికి తెలియజేశారు. స్టే ఉత్తర్వులు లేనప్పుడు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ధర్మాసనం తేల్చి చెప్పింది.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 25, ఆగస్టు 2024



# దాశరథి రంగాచార్యకి రేవంత్ రెడ్డి నివాళి

ఢిల్లీ,మహానాడు:



సాహితీవేత్త, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు స్వర్గీయ దాశరథి రంగాచార్య జయంతి సందర్భంగా ఆ బహుభాషా కోవిదుడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఢిల్లీలోని అధికారిక నివాసంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ముఖ్యమంత్రి గారు దాశరథి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో స్వయంగా పాల్గొనడమే కాకుండా నాటి పరిస్థితులపై అనేక రచనలతో దాశరథి రంగాచార్య తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. వేదాలను తెలుగులోకి అనువదించడం వంటి విప్లవాత్మక చర్యలతో దాశరథి రంగాచార్య చరిత్రలో తనదైన ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# దివ్యదర్శనం పునఃప్రారంభమవుతుందా?


(మొదటి పేజీ తరువాయి..)

టిటిడి ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి పరిశీలించారు.

అలిపిరి వద్ద భక్తులకు ఇదివరకు జారీ చేస్తున్న దివ్య దర్శనం టోకెన్లను పునః ప్రారంభించేందుకు సాధ్యసాధ్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం

ఎస్ఎస్ డి టోకెన్ల జారీ ప్రక్రియను, క్యూ లైన్లను, ఎస్వీబిసి మాస్టర్ కంట్రోల్ రూమ్‌ను, ఎస్వీబిసి పాత పరిపాలన భవనాన్ని పరిశీలించారు

భక్తులకు మరింత సౌకర్యవంతంగా టోకెన్లు జారీ చేయడానికి శాశ్వత క్యూలైన్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరిత గతినపూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తర్వాత అలిపిరి పాదాల మండపం వద్ద ఇదివరకు దివ్య దర్శనం టోకెన్ల జారీ కేంద్రాన్ని, టిటిడి జలప్రసాదాన్ని, లగేజీ కౌంటర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈవో వెంట జేఈఓ వీరబ్రహ్మం, సివి అండ్ ఎస్వో శ్రీధర్, సిఈ నాగేశ్వర రావు, ఎస్వీబీసీ సిఈఓ షణ్ముఖ్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.



GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

From:
A.Paramesh, Btech.
Asst Executive Engineer,
Irrigation-Section, Ghatkesar.

To:
The Station House Officer,
Pocharam, ITC police Station,
Medchal malkajigiri District.

Lr.No: AEE/Irrigation section /Ghatkesar/ Encroachment /56 Dt: 23-08-2024

Sir,

Sub: Irrigation & CAD – Illegally construction of collage building in Buffer zone area by the M/s Anurag Group of institutions, Gayatri Educational Trust in Buffer zone area of Nadam cheruvu, in of Venkatapur H/o Korremula village -Request to file FIR against the defaulters– Reg.

*******

With reference to the subject cited, it is to submit that there is a tank named Nadam cheruvu, Venkatapur Village, Ghatkesar Mandal, Medchal Malkajigiri District bearing UID: 50431201901301 and Geo ID: 786543174230, which was restored under Mission Kakatiya Phase-IV.

Further it is to submit that, there is some illegal activities such as Illegally construction of collage building in Buffer zone area in Nadam cheruvu, Venkatapur village Ghatkesar Mandal has been carried out by the M/s Anurag Group of institutions, Gayatri Educational Trust today i,e dt:22-08-2024. Further, I Sri. A. Paramesh, Asst.Executive Engineer, Irrigation Section, Ghatkesar Mandal, I have inspected the above site on 22-08-2024 and observed that Anurag Group of institutions, Gayatri Educational Trust, are willfully and Illegally construction of collage building in Buffer zone area in Nadam cheruvu, Venkatapur village Ghatkesar Mandal

As per Irrigation Act, construction of any type of structure, altering the water body & its components is highly objectionable and illegal. ACT, 1357F) in this regard, we request you sir to make a detail enquiry & file an FIR against the defaulters and take action

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి షాక్

(మొదటి పేజీ తరువాయి..)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని వెంకటాపురంలో ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్సిటీ బఫర్ జోన్‌లో నిర్మించారని పోచారం పీఎస్‌లో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరమేశ్వర్ ఫిర్యాదు చేశారు. మేడ్చల్ జిల్లా లోని వెంకటాపురం, నాదం చెరువుల బఫర్ జోన్ లలో అనురాగ్ యూనివర్సిటీ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. చెరువును కబ్జా చేసి అనురాగ్ యూనివర్సిటీ మెడికల్ కళాశాల భారీ నిర్మాణం చేపట్టారని ఏఈ పరమేశ్వర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఏఈ పరమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గాడిలో పడుతున్న ఉచిత ఇసుక

(మొదటి పేజీ తరువాయి..)

విధానాన్ని ఆవిష్కరించనుండగా, ఆవిధానం అమలులోకి వచ్చే వరకు వేచిచూడకుండా, ఈ మూడు వారాలు సైతం కఠిన నిబంధనలనే అమలు చేయనున్నామని గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమర్ మీనా తెలిపారు.

ఉచిత ఇసుక విషయంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను ఇమెయిల్-ఐడి: dmgapsandcomplaints @yahoo.com., టోల్-ఫ్రీ నంబర్ 1800-599-4599, ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ప్రతి ఫిర్యాధు పైనా తప్పని సరిగా చర్య తీసుకుని, సంబంధిత వ్యక్తులకు అయా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుండి తిరిగి సమాచారం అందిస్తారని అన్నారు. ఉచిత ఇసుక అందరికీ అందుబాటులోకి తీసుకు రావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఐవిఆర్ఎస్ విధానం ద్వారా ప్రతి రోజు వినియోగదారుల నుండి అభిప్రాయాన్ని సేకరిస్తున్నామన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాల వారిగా ఇసుక నిల్వలు, లోడింగ్ పరిణామం, లబ్దిదారుల సంఖ్య, అందుబాటులో కేటాయింపు తేదీ వంటి వివరాలతో ప్రతి రోజు శాండ్ బులెటిన్ ను విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. వినియోగదారులకు బుకింగ్ సౌలభ్యాన్ని మెరుగుపరచి, రవాణాను సులభతరం చేసి కార్యకలాపాలను క్రమబద్ధీకరించటమే ప్రభుత్వ ధ్యేయమన్న మీనా, ఈ క్రమంలో విజిలెన్స్ మెకానిజంను పటిష్టం చేసి కఠిన చర్యలకు సైతం వెనకాడబోమన్నారు.

సరఫరా కేంద్రాల వద్ద అధిక రద్దీని నివారించడానికి బుకింగ్ ప్రక్రియను రెవిన్యూ కార్యాలయాలకు మార్చామన్నారు. ఇసుక బుకింగ్ కోసం అయా కార్యాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లు నిర్వహిస్తున్నామని, వినియోగదారుల బుకింగ్ కోసం ప్రామాణికమైన ఇన్‌వాయిస్ విధానం పరిచయం చేసామని మీనా తెలిపారు. ఈ కేంద్రాల వద్ద వినియోగదారులకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి, మొబైల్ నంబర్, వాహనం నంబర్, చెల్లింపు వివరాలు, రవాణా రేటులతో కూడిన ఇన్‌వాయిస్‌ను వారికి అందచేస్తామన్నారు.



రీచ్‌లు, స్టాక్‌యార్డ్‌ల సరఫరా సామర్థ్యం ఆధారంగా ఇన్‌వాయిస్‌లో డెలివరీ తేదీ, సమయం ఉంటుందని, రవాణా దారులు నిర్దేశించిన సమయానికి అక్కడికి చేరుకుంటే సరిపోతుందని ముఖేష్ కుమార్ మీనా వివరించారు. ఇకపై ముందుగా ఇన్‌వాయిస్‌లను బుక్ చేసుకోని, అయా రోజులలో షెడ్యూల్ చేయని వాహనాలు రీచ్/స్టాక్‌యార్డ్ వద్ద వేచి ఉండటాన్ని అనుమతించబోమన్నారు.

పోలీసు యంత్రాంగం నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసామని, పటిష్టంగా చెక్ పోస్టులను నిర్వహిస్తామని తెలిపారు. చెల్లుబాటు అయ్యే ఇన్‌వాయిస్‌లు ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించాలని పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చామని, మరోవైపు స్టాక్‌యార్డ్‌లలో లోడింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

రవాణా ధరలు నిర్ణయించి వాటిని వినియోగదారులకు అందుబాటులో ఉంచుతామని, రిజిస్టర్డ్, వెరిఫై చేయబడిన వాహనాలు మాత్రమే రవాణా కోసం ఉపయోగించుకునేలా చూస్తామని మీనా వెల్లడించారు.

స్టాండర్డ్ చార్జీలకు మించి వసూలు చేసిన రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లా కలెక్టర్లు ఉచిత ఇసుకకు సంబంధించిన రోజువారి కార్యకలాపాలు, నమోదైన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సవివరమైన నివేదికను ప్రభుత్వానికి సమర్పించేలా అదేశాలు జారీ చేసామన్నారు.

నిబంధనల ఉల్లంఘన, అక్రమ మైనింగ్, అదనపు రవాణా ఛార్జీల వసూలు వంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి స్వయంగా స్పష్టం చేసారన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||
ఆదివారం 25, ఆగస్టు 2024

# కలెక్టర్లు నెలకు ఒకసారి హాస్టళ్లల్లో నిద్రించాల్సిందే

- సీఎస్ కీలక ఆదేశాలు

హైదరాబాద్,మహానాడు: తెలంగాణ రాష్ట్రంలోని కలెక్టర్లకు సీఎం శాంతి కుమారి కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్లు తమ పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లల్లో నెలకు ఒకసారి నిద్ర చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే స్కూల్స్, హాస్టల్స్ తనిఖీల్లో తీసుకున్న చర్యలను డైరీలో రాయాలని. రాత్రి హాస్టళ్లలో కలెక్టర్లు బస చేసి పరిస్థితులు తెలుసుకోవాలని సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గత కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలోని అనేక పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలు, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్, విష జ్వరాలు, సౌర్యాల కొరతపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి



సంఘాలతో పాటు ప్రతిపక్షాలు నిరసన చేస్తున్న విషయం తెలిసిందే.

## విచారణకు పిలిచిన వారందరినీ స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలుపుతారా?

- తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి



హైదరాబాద్,మహానాడు: ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్, రికార్డింగ్ డాన్సులు చేసినా తాము ఏమంటాం అంటూ మహిళలను కించపరి చేలా కేటీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల మహిళా కమిషన్ సుమో టోగా స్వీకరించి విచారణకు పిలిచింది. అయితే విచారణకు వెళ్లిన కేటీఆర్ కు మహిళా కమిషన్ సభ్యులు స్వాగతం పలికి రాఖీ కట్టి పంపించారు.

బయటేమో బీఆర్ఎస్- కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు ఒకరికొకరు విమర్శించుకుంటూ, విచారణకు పిలిచి మహిళా కమిషన్ సభ్యులు రాఖీ కట్టి పంపించారు.

విచారణకు పిలిచిన వారందరినీ అలాగే స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలుపుతారా? కేవలం ఒకరినొకరు విమర్శించుకుని, లబ్ధి పొందడమే ఇరు పార్టీల ఆలోచన.దీన్నిబట్టి కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అర్థం అవుతోంది. ఈ విషయం మహిళలంతా తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. అలాగే బీఆర్ఎస్- కాంగ్రెస్ పార్టీలకు చెందిన మహిళా కార్యకర్తలు గమనించాలి.

## 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

- తల్లి,బిడ్డ ఇద్దరూ సురక్షితం

బిచ్కుంద,మహానాడు: కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని తక్కడ్‌పల్లి గ్రామాని కి చెందిన గర్భిణీ అశ్విని బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రి నుండి 108 అంబులెన్స్‌లో బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించగా మార్గమధ్యంలో అంబులెన్స్ లో ప్రసవించింది. ఈ సందర్భంగా అంబులెన్స్ సిబ్బంది మాట్లాడుతూ తల్లి,బిడ్డ ఇద్దరూ సురక్షితంగా ఉన్నారని తెలిపారు. అనంతరం బాన్సు వాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లామన్నారు. ఇందులో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అనిల్, అంబులెన్స్ డ్రైవర్ కాశీనాథ్, అంగన్వాడి టీచర్ తదితరులు ఉన్నారు.

## భారత్ సరిహద్దులో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని నిర్బంధించిన బంగ్లాదేశ్ గార్డులు

బంగ్లాదేశ్: బంగ్లాదేశ్‌లోని సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ సిల్హెట్‌లో భారతదేశానికి ఈశాన్య సరిహద్దు నుండి నిర్బం



ధించబడ్డారని బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ శుక్రవారం ఆలస్యంగా తెలిపింది. సిల్హెట్‌లోని కనైఘాట్ సరిహద్దు గుండా భారత్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి షంషుద్దీన్ చౌదరి మాణిక్‌ను అదుపులోకి తీసుకున్నట్లు బంగ్లాదేశ్ ప్రధాన కార్యాలయం ఎసెమ్మెస్ ద్వారా విలేకరు లకు తెలియజేసింది.

## విశాఖ రైల్వే జోన్‌పై అధికారులతో విశాఖ ఎంపీ శ్రీభరత్ భేటీ

**కొత్త రైళ్ళకు ప్రతిపాదనలు**

**విశాఖ బెంగళూరు మధ్య ప్రత్యేక రైలు పై విజ్ఞప్తి**

విశాఖపట్నం, మహానాడు: డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో శనివారం విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్, స్థానిక శాసన సభ సభ్యులతో కలిసి రైల్వే కు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులు, రైల్వే లైన్ల అభివృద్ధి, కొత్త రైళ్ల ప్రతిపాదనలు, తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించారు.

అమృత్ భారత్ స్కీం కింద విశాఖపట్నం, సింహాచలం, కొత్తవలస స్టేషన్లకు మంజూరైన నిధులు, వాటి పనుల పురోగతిని సమీక్షించిన ఎమ్.శ్రీభరత్ ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ రవాణా మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

విశాఖపట్నం లోని పోర్టులు, స్టీల్ ప్లాంట్, ఇతర పరిశ్రమలు రైల్వే మార్గాల ద్వారా భారీగా రవాణా చేస్తున్న నేపథ్యంలో, ప్రత్యేక లైన్ల ఏర్పాటుకు, రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన వివరాలను అధికారులతో చర్చించారు. దువ్వాడ స్టేషన్ లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కు స్టాప్ ఇవ్వాలనే ప్రతిపాదనను కూడా అధికారుల ముందుకు ఉంచారు. దీనిపై సానుకూల స్పందన లభించింది. ఇది దువ్వాడ ప్రాంత ప్రయాణికులకు అనేక ప్రయోజనాలను అందిస్తుందని శ్రీభరత్ అభిప్రాయపడ్డారు.

విశాఖపట్నం-బెంగళూరు మధ్య ప్రత్యేక రైలును వారంలో మూడు రోజులు నడపాలని, వీలైనంత త్వరగా ఈ సర్వీసును ప్రారంభించాలన్న ప్రాధాన్యతను , విశాఖ లోని వివిధ వర్గాల నుంచి వస్తున్న డిమాండ్ ను రైల్వే అధికారులకు ఆయన వివరించారు. ఇది రెండు నగరాల మధ్య రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరచడమే కాకుండా, ఆర్థిక, వ్యాపార సంబంధాలను కూడా బలపరుస్తుందని ఆయన పేర్కొన్నారు.




విశాఖపట్నం రైల్వే జోన్ పై కూడా ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. రైల్వే జోన్‌కు సంబంధించిన పనులు, కేటాయించిన నిధులు, భూమి కేటాయింపు తదితర విషయాలను సమీక్షించారు. రానున్న రోజుల్లో జోన్ అభివృద్ధి పనుల పురోగతిపై మరింత స్పష్టత ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

గాజువాక లో రైల్వే కు సంబంధించిన పనుల గురించి చర్చించారు. తుంగ్లాం భూ సమస్య, వడ్లపూడి వద్ద రైల్వే డ్రైనేజీ సమస్య వంటివి, సింహాచలం, మర్రిపాలెం, గోపాలపట్నం, కంచరపాలెం వంటి ప్రదేశాల్లో రైల్వే కు సంబంధించిన పలు అంశాలను కూడా సమావేశంలో చర్చించారు. సమీక్షా సమావేశంలో గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు , విశాఖపట్నం పార్లమెంటరీ అధ్యక్షులు గండి బాబ్జి , విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు , ఈ సమావేశం లో డివిజన్ రీజినల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్ , డివిజనల్ ఇంజనీర్ జగదీశ్వర రావు , డివిజన్ ఆపరేషన్స్ మేనేజర్ తన్మయ్ , ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ ఇంచార్జి సునీల్ పాల్గొన్నారు.

## కాలువలో ఈతకు వెళ్ళిన ముగ్గురు యువకుల గల్లంతు!

దర్శి, మహానాడు: దర్శి బ్రాంచ్ కాలువలో ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. వీరంతా దర్శి మండలం కొత్తపల్లి, కొర్లమడుగు, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన వారు. వారిలో కొత్తపల్లికి చెందిన పోతిరెడ్డి లోకేష్ రెడ్డి (20సం) మృతదేహం లభ్యం కాగా, మరో ఇద్దరి కోసం గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతయిన యువకులు కొర్ల మడుగు, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన కుందూరు కిరణ్ కుమార్ రెడ్డి (19), బత్తుల మణికంఠ రెడ్డి (20) గా స్థానికులు చెప్తున్నారు. గల్లంతైన ముగ్గురు యువకులు దర్శి లో ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు సమాచారం.

**దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ లక్ష్మీ ఆరా...**

దర్శి బ్రాంచ్ కెనాల్ లో యువకులు గల్లంతయ్యారు. ఈ సంఘటనపై దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సంఘటన స్థలానికి చేరుకొని సీఐ రామారావు, ఎస్ఐ మురళీతో తదుపరి చర్యల నిమిత్తం మాట్లాడారు. బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఎలా జరిగిందని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. దర్శి బ్రాంచ్ సాగర్ కాలవలో ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు గల్లంతు కాగా, వారిలో ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరి



ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ తో లక్ష్మి మాట్లాడారు. అవసరం అయితే ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను రప్పించి, మిగిలిన యువకుల ఆచూకీ కనుగొనాలని అధికారులను కోరారు.

## విచారణకు పిలిచి రాఖీ కట్టిన మహిళా కమిషన్ సభ్యులు

హైదరాబాద్,మహానాడు: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఇవాళ మహిళా కమిషన్ ముందు హాజరయ్యారు. మహిళలపై చేసిన వ్యాఖ్యలకు ఆయన మహిళా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. ఇవాళ ఉదయం 11 గంటలకు కేటీఆర్.. మహిళా కమిషన్ కార్యాలయానికి వచ్చారు. దీనికి ముందు మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున హైడ్రామా నడిచింది. ఇది మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు పోటాపోటీగా నిరసనలు, నినాదాలకు దిగారు. కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా.. సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్



డిమాండ్ చేసింది. ఇరువర్గాల మధ్య వాగ్వాదం, పరస్పరం తోపులాట జరగడంతో పోలీసులు వచ్చి అడ్డుకున్నారు.

ఈ క్రమంలోనే పోలీసులు కాంగ్రెస్ మహిళా నేతలను



అరెస్ట్ చేశారు.

మొత్తానికి కేటీఆర్ మహిళా కమిషన్ ఎదుట హాజరయ్యారు. వివరణ ఇచ్చేందుకని ఆయన వస్తే.. మహిళా కమిషన్ సభ్యులు పోటీలు పడి మరీ రాఖీలు కట్టడం ఒకింత ఆశ్చర్యంగా అనిపించింది. విచారణకు పిలిచి కేటీఆర్‌కు రాఖీ కట్టి సోదర అనుబంధాన్ని మహిళా కమిషన్ సభ్యులు చాటుకున్నారు.

అనంతరం ఉచిత బస్సు ప్రయాణ విషయంలో మహిళలపై తాను చేసిన కామెంట్స్ యథాలాపంగా చేసినవేనని కేటీఆర్ వివరణ ఇచ్చారు. మహిళలంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై ఇటీవల జరిగిన దాడులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు.

## గుజరాత్‌లో తెలంగాణ పోలీసుల భారీ ఆపరేషన్

- 36 మంది అరెస్ట్
- హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు: గుజరాత్ సిటీలో తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు చేపట్టిన భారీ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. ఈ మిషన్లో ఓ చార్టెడ్ అకౌంటెంట్ సహా మొత్తం 36 మంది మోస్ట్ వాంటెడ్ నిందితులను అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల్లో ఏడు గురు సైబర్ క్రైమ్ కింగ్ పిన్స్ ఉన్నట్లు వెల్లడిం చారు. నిందితులపై దేశవ్యాప్తంగా మొత్తం 983 కేసులు నమోదు అయ్యాయని.. ఇందులో 11 ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్, 4 ట్రేడింగ్ ఫ్రాడ్స్, 4 ఫెడెక్స్ ఫ్రాడ్స్, కొరియర్ ఫ్రాడ్స్క సంబంధించిన కేసులు ఉన్నట్లు సీపీ మీడియాకు వివరించారు. కాగా, పెరిగిన టెక్నాలజీని ఆసరాగా చేసుకుని ఇటీవల సైబర్ క్రిమినల్స్ రెచ్చిపోతు న్నారు. ఓటీపీ, లింక్‌ల పేరుతో క్షణాల్లోనే కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో నమోదు అయిన కేసుల్లో విచారణ సందర్భంగా గుజరాత్ వెళ్లిన తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు ఒకేసారి 36 మంది మోస్ట్ వాంటెడ్ సైబర్ క్రిమినల్స్ అరెస్ట్ చేయడం గమనార్హం.

## ఓల్డ్ సిటీలో భూ సేకరణ

- మెట్రో విస్తరణకు ముందడుగు

హైదరాబాద్,మహానాడు: పాత బస్తీలో మెట్రో విస్తరణలో భాగంగా భూ సేకరణకు హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చంద్రయణ



గుట్ట దాకా 7.5 కిలో మీటర్ల మేర భూ సేకరణకు పనులు ప్రారంభించింది. రోడ్ల విస్తరణ, స్టేషన్ల నిర్మాణానికి వీలుగా భూ సేకరణ ప్రారంభించినట్టు మెట్రో ఎండి ఎన్.వి.ఎస్ రెడ్డి తెలిపారు

## అసోం మైనర్ బాలిక గ్యాంగ్ రేప్ ప్రధాన నిందితుడు మృతి

ధింగ్,మహానాడు: అస్సాంలోని ధింగ్‌లో 14 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులలో ఒకరు శనివారం తెల్లవారుజామున చెరువులో దూకి మరణించాడు.

శుక్రవారం రాత్రి, పోలీసులు అరెస్టు చేసిన నిందితులను నేరస్థలానికి తీసుకువెళ్లారు. ఘటనకు సంబంధించిన క్రైమ్




సీన్ రీక్రియేట్ చేస్తున్న సమయంలో నిందితుడు పారిపోయేం దుకు ప్రయత్నిస్తూ సమీప చెరువులోకి దూకాడు. దీంతో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. పోలీసులు సహాయంతో SDRF బృందం ఈ ఉదయం చెరువు నుండి నిందితుడి మృతదేహాన్ని వెలికితీసింది. ఆగస్టు 22వ తేదీ సాయం త్రం ఢింగ్ ప్రాంతంలో 14 ఏళ్ల మైనర్ బాలికపై ముగ్గు రు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

ఈ సంఘటన తర్వాత, ధింగ్ ప్రాంతంలో భారీ ఎత్తు న నిరసనలు మొదలయ్యా యి. అక్కడ స్థానిక ప్రజలు, వివిధ సంస్థలు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అస్సాం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జిపి సింగ్ శుక్ర వారం సంఘటనా స్థలాన్ని సందర్శించి బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీనియర్ పోలీసు అధికారులతో కూడా మాట్లాడారు.

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ॥ ఆదివారం 25, ఆగస్టు 2024


## 11 నగర వనాల అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ,మహానాడు:**
రాష్ట్రంలో నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాలు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఆమోదం తెలియ చేసిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 11 మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా నగర వనాలు అభివృద్ధి నిమిత్తం తొలి విడతగా రూ.15.4 కోట్లను కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ నిధులను మంజూరు చేసిందని తెలిపారు.

ఈ నిధులతో గార్గేయపురం నగర వనం, కర్నూలుబీ కడప నగర వనం, వెలగాడ నగర వనం, నెల్లిమర్లబీ చిత్తూరు డెయిరీ నగర వనం, చిత్తూరుబీ కలిగిరి కొండ నగర వనం, చిత్తూరుబీ కైలాసగిరి నగర వనం, శ్రీకాళహస్తిబీ ప్రకాశరావుపాలెం నగర వనం, తాడేపల్లిగూడెంబీ శ్రీకృష్ణదేవరాయ కోట ఎకో పార్క్ నగర వనం, పెనుకొండబీ బత్రేపల్లి వాటర్ ఫాల్స్ ఎకో పార్క్ నగరవనం, కదిరిబీ కాశీబుగ్గ నగర వనం, పలాసబీ ఈస్టర్న్ ఘాట్ బయోడైవర్సిటీ సెంటర్ నగర వనం, విశాఖపట్నంలను అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ శాఖ అధికారులతో చర్చించారు. నగర వనాలకు సంబంధించిన పనులపై ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగర వనాల అభివృద్ధి వేగంగా పనులు సాగుతున్నాయనీ, రాబోయే 100 రోజుల్లో 30 నగర వనాల పనులు పూర్తి కావస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.



రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, ఇందులో భాగంగా నగర వనాలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు.

### 30వ తేదీన వన మహోత్సవం

ఈ నెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని, ఇందులో ప్రజలు ముఖ్యంగా యువత భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక వేడుకలా చేయాలని, ప్రభుత్వ శాఖలతోపాటు అన్ని విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలు, పరిశ్రమలు, పేపర్ మిల్లులు, అధ్యాత్మిక సంస్థలు అన్నింటినీ ఇందులో పాలుపంచుకొనేలా చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయండి

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి జూపల్లి వినతి
- సెప్టెంబర్ నెలాఖరులోగా టెండర్లు ప్రారంభయ్యేలా చర్యలు తీసుకుంటామన్న గడ్కరీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 24,మహానాడు:**
కృష్ణా నదిపై సోమశిల (తెలంగాణ) – సంగమేశ్వర (ఆంధ్ర ప్రదేశ్) మధ్య డబుల్ డెక్కర్ కేబుల్ ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రక్రియవేగవంతం అయ్యేలా చూడాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు.

శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో .. మంత్రి జూపల్లి సమావేశమయ్యారు. కొల్లాపూర్ నియోజక వర్గ పరిధితోని ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మాణంతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్‌లోని వివిధ జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టల గురించి ఆయనతో సుధీర్ఘంగా చర్చించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నడుమ కృష్ణా నదిపై రూ.1,082.56 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఐకానిక్ తీగల వంతెన నిర్మాణ ప్రక్రియ వివిధ కారణాల వల్ల గత రెండేళ్లుగా పెండింగ్ లో ఉందని, నిర్మాణ పనులు ప్రారంభయ్యేలా చర్యలు తీసుకోవాలని నితిన్ గడ్కరీని కోరారు.

ఈ వంతెన నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో పర్యావరణ, దేవాలయ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు మరింత సులువైన మార్గం ఏర్పడటంతో పాటు తెలంగాణ నుంచి తిరుపతికి కనీసం 70–80 కిలో మీటర్ల మేర దూరం తగ్గే అవకాశం ఉందని, గంటన్నర ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని, అంతే కాకుండా ప్రయాణికులు పడవ ప్రమాదాల భారిన పడ కుండా.. సురక్షిత ప్రయాణానికి దోహదపడుతుందని వివరించారు.

చుట్టూ విశాలమైన శ్రీశైలం జలాశయం, నల్లమల అడవి, ఎత్తైన పర్వతాల మధ్య నిర్మించే ఈ వంతెన తెలంగాణ వైపున లలితాసోమేశ్వర ఆలయం, ఆంధ్రప్రదేశ్ వైపున సంగమేశ్వర ఆలయాన్ని చూడటానికి ఇదో కేంద్రంగా మారుతుందని



తెలిపారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు పనులు త్వరిత గతిన ప్రారంభమయ్యేలా చూడాలని గడ్కరీకి విన్నవించారు.

దీనిపై నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి జూపల్లి తెలిపారు. అవసరమైన ప్రక్రియలన్నింటినీ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరులోగా టెండర్లు ప్రారంభ మయ్యేలా చర్యలు తీసుకుంటామని హామినిచ్చినట్లు చెప్పారు.

మరోవైపు అలంపూర్ "ఎక్స్" రోడ్ (NH–44) నుండి నల్గొండ (NH 565) వరకు 203.5 కి.మీ రోడ్డు అలంపూర్, జట్రోల్, పెంట్లవెల్లి, కొల్లాపూర్, లింగాల్, అచ్చంపేట, హాజీపూర్, డిండీ, దేవరకొండ – మల్లేపల్లి మార్గం ద్వారా.., కృష్ణా నది మీద 1.5 కి.మీ ప్రధాన వంతెనను కలిగి ఉండే రోడ్డును జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని గడ్కరీని కోరారు.

ఈ రహదారి నిర్మాణం వల్ల పరిశ్రమలు, వ్యవసాయ వృద్ధి– మార్కెటింగ్ సులభతరం అవుతుందని, రాకపోకలు మెరుగుపడి.. దూరం భారం తగ్గడంతో పాటు వైద్యం సౌకర్యాలు మరింత చేరువవుతాయని, ముఖ్యంగా ఈ ప్రాంత గిరిజనులకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. వీట న్నింటిని పరిశీలించి.. తగు చర్యలు తీసుకుంటామని గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

## నిబంధనలు పాటిస్తే ప్రమాద రహిత ప్రయాణం

- నగర ఉప పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) చక్రవర్తి

**విజయవాడ,మహానాడు:**
రహదారి భద్రత విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని నగర ట్రాఫిక్ డిసిపి కె. చక్రవర్తి అన్నారు. నిబంధనలను పాటిస్తూ ప్రయాణం చేస్తే ప్రమాదరహితంగా ఇంటికి చేరుకుంటామన్నారు. నిర్మలా హైస్కూల్ లో శనివారం నిర్వహించిన ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమంలో ఆయన విధ్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రస్తుత పరిస్థితులలో చిన్నారులే తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి చెబుతుండటం వారి అవగాహనకు నిదర్శనమని డిసిపి చక్రవర్తి అన్నారు. చిన్న పొరపాటు అయా కుటుంబాలకు జీవితకాలపు శిక్షగా మిగిలిపోతుందన్నారు. ప్రత్యేకించి విద్యార్థులు, యువత పెరుగుతున్న ట్రాఫిక్ ను




దృష్టిలో ఉంచుకుని పోలీసు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జిబి అంటోని, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మ్యాగి తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు లేకుంటే
## భవిష్యత్‌లో పెను ముప్పు

- బ్రహ్మ కుమారీస్ ప్రతినిధి రామేశ్వరి

**సీతమ్మధార,మహానాడు:**
ప్రతి ఇంట్లో విధిగా ఇంకుడు గుంతలు వుండాలి అని బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి కోరారు. సంఘ మిత్ర సోషల్ సర్వీసెస్ (సీతమ్మ ధార) ఆధ్వర్యంలో శనివారం ఆసీల మెట్ట జీ వీ ఎం సీ గాంధీ పార్కులో ఐదు రోజుల అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

ప్రకృతి ప్రసాదించిన వర్షపు నీరు వృథాగా కాలువలు ద్వారా సముద్రంలో కలిసి పోవడం విచారకరం అన్నారు. అమెరికా వంటి దేశాల్లో ఇంకుడు గుంతలు తప్పనిసరి అన్న నిభందనలు వున్నాయని గుర్తు చేశారు. ఇంకుడు గుంతలు ద్వారా భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయి అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. అపార్ట్మెంట్లు, వ్యక్తిగత నివాసాల్లో ప్రజలంతా విధిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.


సంఘమిత్ర సంస్థ అధినేత సూరిబాబు మాట్లాడుతూ, ప్రజల్లో ఇంకుడు గుంతలు పట్ల అవగాహన పెరగాలి అన్నారు. ప్రతి ఇంటి నిర్మాణంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి అని కోరారు. లేని పక్షంలో ఇంటి ప్లాన్ ఇవ్వకూడదు




అని సూచించారు. గాంధీ పార్కులో నాలుగు రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు మీద అవగాహన కల్పిస్తాం అన్నారు. ఇంకుడు గుంతలు లేని ఇల్ల మున్సిపల్ కొలాయిలు మూడు నెలలు కట్ చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బాల వికాస్ ఫౌండేషన్ కార్యదర్శి నరవ్ ప్రకాశ రావు, సోషల్ వర్కర్ హరి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి పారిశ్రామికవేత్త కంపెనీలలో పూర్తి సేఫ్టీ పద్ధతులను పాటించాలి




- రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత

**అనకాపల్లి ఆగష్టు 24,మహానాడు:**
అచ్యుతాపురం సెజ్‌లో ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద ఘటనలో 17 మంది మరణించడంతో పాటు 20 మందికి తీవ్ర గాయాలు, 18 మందికి స్వల్ప గాయాలు కావడం దురదృష్టకరమైన సంఘటన అని రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు.

పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికవేత్తల సంఘాల సభ్యులు మరియు జిల్లా అధికారులతో పరిశ్రమలలో ఉద్యోగుల భద్రత, పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదలపై తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై శనివారం ఉదయం సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా హెూం శాఖ మంత్రి మాట్లాడుతూ ఎసెన్షియా ఫార్మా ప్రమాద ఘటన జరిగిన తదుపరి ఇలాంటి సమావేశం నిర్వహించుకోవడం బాధాకరమన్నారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లతో పాటు జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తమై ప్రతిక్షణం పర్యవేక్షిస్తూ బాధితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు.



అదేవిధంగా ఫైర్ సిబ్బంది ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ఎంత శ్రమించారనేది తెలిపారు. బల్క్ డ్రగ్స్ పరిశ్రమలలో రియాక్టర్ వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగు తున్నాయని చెప్పారు. ఇలా జరగకుండా ఉండాలంటే ప్రతి పారిశ్రామికవేత్త వారి కంపెనీకి సంబంధించి పూర్తి సేఫ్టీ పద్ధతులు పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సేఫ్టీ కిట్స్ కూడా లేని పరిశ్రమలు ఉన్నాయని, అధికారులు తనిఖీలు నిర్వహించి అటువంటి కంపెనీ యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఉద్యోగులకు శిక్షణ ఇచ్చిన అనంతరం విధులు లోకి తీసుకోవాలన్నారు. చిన్న చిన్న పొరపాట్లు భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలుగా మారే పరిస్థితి వస్తుందని, ప్రతి పారిశ్రామికవేత్త ఎస్ఓపి పాటించాలన్నారు. నిన్న జరిగిన సంఘటన చివరిదిగా ఉండాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పారిశ్రామికవేత్తలు సేఫ్టీ పద్ధతులను పాటించాలన్నారు.

ఏ ఒక్కరూ ప్రాణం నష్టపోకూడదని అందుకు పారిశ్రామిక వేత్తలు సహకరించాలని మంత్రి కోరారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా అధికారులు స్పందించడం జరిగిందని, సంఘ టన జరిగిన 24 గంటలలోపే ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాల సభ్యులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున చెక్కులను ఎక్స్ గ్రేషియాగా అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తీవ్ర గాయాలైన 20 మందికి ఒక్కొక్కరికి 50 లక్షలు చొప్పున, స్వల్ప గాయాలైన 18 మందికి ఒక్కొక్కరికి 25 లక్షలు చొప్పున వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. వైద్యం పొందుతున్న ఉద్యోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి రెడ్ మరియు ఆరెంజ్ జోన్ లో ఉండే కంపెనీలను ఈ కమిటీ పరిధిలోకి తీసుకు వస్తామన్నారు.

ప్రతి కంపెనీలో ప్రమాదం జరిగే అవకాశం ఉన్న సమ యంలో అలారం ఏర్పాటు, మాక్ డ్రిల్స్ నిర్వహణ, అవసర మైన ఉద్యోగులకు సేఫ్టీకిట్స్ అందుబాటులో ఉంచాలని పారి శ్రామికవేత్తలకు సూచించారు. జిల్లా అధికారులు, మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు స్వయంగా వచ్చి సమీక్ష నిర్వహించి, మంత్రులకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాటా ్లడుతూ ఒకపక్క ఇండస్ట్రీస్ రావాలి,అదే సమయంలో సేఫ్టీకి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఎవరైనాసరే ప్రాపర్ ఎస్ఓపీ ఫాలో అయితే ఇటువంటి సంఘటనలు జరగవు అన్నారు. అవసరమైన టెక్నాలజీస్ ను అడాప్ట్ చేసుకుని, స్మెల్ ను గుర్తించే సెన్సార్స్ వస్తున్నాయి, లీకేజీలను గుర్తించే సెన్సార్స్ వస్తున్నాయి.. ఇండస్ట్రీస్ మేనేజ్ మెంట్‌లు కూడా లేటెస్ట్ టెక్నాలజీలను వినియోగించుకోవాలన్నారు.

ఆలోచన విధానంలో మార్పులు రావాలని, ఏదైనా సంఘ టన జరిగినప్పుడు ఇటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం పట్ల అవగాహన ఉండాలన్నారు. ప్రస్తుతం పరిశ్రమల శాఖలో ఉన్నవారికి సరైన స్థాయిలో ట్రైనింగ్ అవసరమన్నారు. అదేవిధంగా అన్ని ఫ్యాక్టరీలలో నాలుగు రోజులు పాటు ఉద్యోగుల విషయంలో ట్రైనింగ్ ఇస్తే ఇటువంటి సంఘటనలు పునరావృతం కావన్నారు.

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ "ప్రతీ పరిశ్రమ తమ భద్రతా ప్రమాణాలను సమీక్షించుకోవాలన్నారు" ఇంటర్నల్ సేఫ్టీ ఆడిట్ వల్ల అనేక సమస్యలు తొలగుతాయని తెలిపారు. ప్రతీ పరిశ్రమలో ప్రమధాలు జరగకుండా తీసు కోవలసిన చర్యలు, అనుకోని సంఘటన జరిగినప్పుడు చేపట్ట వలసిన చర్యలు గురించి ప్రణాళిక తయారు చేసుకోవాల న్నారు. జిల్లా సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేయడం జరుగు తుందని, పరిశ్రమలను తరచూ తనిఖీ చేస్తామని తెలిపారు.

శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, సుంద రపు విజయ్ కుమార్, పంచకర్ల రమేష్ బాబులు తమ తమ అభిప్రాయాలను, సూచనలను, పారిశ్రామికవేత్తలకు, అధికారు లకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రమాదాలలో "జీరో



జోన్"గా ఉండేందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

చివరగా అచ్యుతాపురం సెజ్‌లో ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద ఘటనలో మరణించిన 17 మంది ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపిక పాటిల్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, పరిశ్రమల శాఖ, బ్రాయిలరర్స్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఏపీఐఐసీ అధికారులు, వివిధ పారిశ్రామికవేత్తలు, పారి శ్రామికవేత్త సంఘ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 25, ఆగస్టు 2024




## విద్యార్థులకు ఆర్‌బీఐ క్విజ్

- రూ.10 లక్షలు గెలుచుకునే అవకాశం

న్యూఢిల్లీ,మహానాడు:
భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) స్థాపించి 90 ఏళ్లు పూర్తయింది.. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కాలేజీ విద్యార్థుల కోసం 'ఆర్‌బీఐ 90 క్విజ్' ను ప్రకటించింది.

ఈ పోటీలో విజయం సాధించిన విద్యార్థులు రూ. 10 లక్షల బహుమతి గెలుచుకోవచ్చు.. దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ పోటీ కోసం ఆన్‌లైన్‌లో ఆడిషన్స్ నిర్వహిస్తారు. అనంతరం వివిధ దశల్లో రాష్ట్ర చాంపియన్‌ను ఎంపిక చేస్తారు. వారు ఆ తర్వాత జాతీయ స్థాయిలో పోటీ పడాల్సి ఉంటుంది. అక్కడ గెలిచిన వారికి రూ. 10 లక్షల బహుమతి నగదు అందిస్తారు.

ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ నెల 20న ఈ క్విజ్‌ను ప్రారంభిస్తూ విద్యార్థుల నుంచి ఎంట్రీలు ఆహ్వానించారు. ఆర్థిక ప్రపంచంలో విద్యార్థులు తమ జ్ఞానాన్ని నిరూపించు కోవడం, ఆర్థిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన పెంచడం, డిజిటల్ ఫైనాన్స్‌ను సురక్షితంగా, బాధ్యాయుతంగా వినియోగించడంపై వారిని ప్రోత్సహించడం ఈ క్విజ్ ఉద్దేశం.

జాతీయ స్థాయి విజేతకు రూ.10 లక్షలు ప్రథమ బహుమతిగా లభిస్తాయి. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ. 8 లక్షలు, రూ. 6 లక్షలు అందిస్తారు. జోనల్ స్థాయిలో తొలి ముగ్గురు విజేతలకు రూ. 5 లక్షలు, రూ. 4 లక్షలు, రూ. 3 లక్షలు అందిస్తారు.రాష్ట్ర స్థాయిలో ఈ బహుమతి వరుసగా రూ. రూ. 2 లక్షలు, రూ. 1.5 లక్షలు, రూ. లక్షగా ఉంటుంది..

25 ఏళ్లు నిండని (1 సెప్టెంబర్ 1999 తర్వాత జన్మించిన వారు) వారు ఈ క్విజ్‌లో పాల్గొనవచ్చు.. ఇందులో పాల్గొనేందుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించాల్సిన పని లేదు. కాకపోతే, దేశంలో ఎక్కడైనా సరే కాలేజీలో చదువుతూ ఉండాలి. ఇప్పటికే ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు సెప్టెంబర్ 17 వరకు కొనసాగుతాయి.

కరెంట్ అఫైర్స్, చరిత్ర, సాహిత్యం, క్రీడలు, ఆర్థికం, జనరల్ నాలెడ్జ్ వంటి వాటిపై ప్రశ్నలు ఉంటాయి. తమ తెలివి తేటలను ప్రదర్శించడంతో పాటు డబ్బులు కూడా గెలుచుకునే అవకాశం ఉన్న 'ఆర్‌బీఐ 90 క్విజ్' మీ కోసమే.. మరెందుకు ఆలస్యం.. వెంటనే మీ ఎంట్రీని కూడా పంపండి. లక్షల రూపాయలు గెలచుకోండి.

## డిసెంబర్ 1నుంచి అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం

- అమరావతి నిర్మాణానికి రూ. 60 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా
- నాలుగేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తిచేయాలని టార్గెట్
- అమరావతితో పాటు ఏకకాలంలో 26 జిల్లాల అభివృద్ధి
- లే అవుట్‌లు, భవన నిర్మాణాలకు అనుమతులు సరళతరం
- క్రెడాయ్ సౌత్ కాన్‌లో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ

విజయవాడ, మహానాడు:
అమరావతి నిర్మాణ పనులు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. రాజధానిలో




ప్రస్తుత పరిస్థితిపై అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. మూడు నెలల్లో అధ్యయనం పూర్తి చేసి ఆ తర్వాత నిర్మాణం మొదలు పెడతామన్నారు. విజయవాడ శివారు కంకిపాడులోని ఓ ప్రైవేట్




ఫంక్షన్ హాల్లో జరిగిన క్రెడాయ్(కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా )సౌత్ కాన్ 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతి నిర్మాణానికి 60 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసామన్నారు. నాలుగేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు తనకు చెప్పారన్నారు. వీలైనంత త్వరగా రాజధాని పూర్తయ్యేలా ముందుకెళ్తున్నమని అన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ కోరారు. లే అవుట్లు, భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేస్తామని... కానీ నిబంధనలు ఉల్లంగించవద్దని కోరారు... అన్ని అనుమతులు సింగిల్ విండో విధానంలో ఇచ్చేలా సాఫ్ట్ వేర్ రూపకల్పన చేస్తున్నామన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం లో మెరుగైన విధానాలు అమలు చేసేందుకు 11 రాష్ట్రాల్లో అధికారుల కమిటీలు అధ్యయనం చేస్తున్నాయని మంత్రి చెప్పారు. క్రెడాయ్ ప్రతినిధులతో చర్చిన తర్వాతే నిబంధనలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. జీవో నెంబర్ 90 అమలు, రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ లో వెసులుబాటు అంశాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. తణుకులో టీడీఆర్ బాండ్ల జారీలో పెద్ద స్కాం జరిగిందన్నారు.

## ఐదేళ్ళ వైసీపీ పాలనలో గ్రావెల్‌తో రూ.కోట్లు గడించారు

- సవాల్‌కు సిద్ధమై బోసుబొమ్మ కూడలికి వెళ్ళిన ఎమ్మెల్యే కొలికపూడి



తిరువూరు, మహానాడు:
ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలు అక్రమంగా గ్రావెల్‌ను తవ్వి కోట్లాది రూపాయలు గడించారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆరోపించారు. ఈ మేరకు ప్రత్యర్థులు విసిరిన సవాల్‌ను స్వీకరించి తిరువూరు బోసుబొమ్మ కూడలికి శనివారం ఉదయం వెళ్ళారు. అక్కడి మీడియాతో మాట్లాడారు. అక్రమమట్టి తవ్వకాలంటూ సాక్షి పత్రికలో వచ్చిన కథనానికి ఎమ్మెల్యే స్పందించారు.. తిరువూరు నియోజకవర్గంలో ఖనిజ సంపద ఉంది.. దీనిపై వైసీపీ మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డిలు కన్నేశారు. వైసీపీ పాలన దోపిడీపై సాక్షాలతో నిరూపిస్తాను. మా రెండునెలల పాలనలో ప్రజా అవసరాలకు మాత్రమే పారదర్శకతతో అనుమతులు ఇస్తున్నాం.. అనుమతులు లేకుండా ఇసుక తరలించిన 40 ట్రాక్టర్ లను నియోజకవర్గ వ్యాప్తంగా పోలీసులు చట్టపరంగా సీజ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అక్రమంగా మట్టి తరలించిన ప్రదేశాల్లో పాత ఫోటోలను ప్రచురించి తప్పుడు కథనాలు అల్లుతున్నారు. ఎప్పుడైనా చర్చకు సిద్ధమే, మీ వైసీపీ పార్టీ సిద్ధమా? అని మీడియా ముఖంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు. సొంత పట్టాభూమి కలిగిన యజమాని అనుమతులతో తన వెంచర్ కు గ్రావెల్ తరలించుకున్నారు. పట్టణ అభివృద్దే తన ప్రాధాన్యం... ప్రజలకు మంచి చేసేందుకు ఎప్పుడు ముందుం టాను. అసత్య కథనాలు ప్రచురిస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వైసీపీ నాయకులకు సవాల్ చేస్తున్న మీరు ఇక్కడికి రాలేదు.... మీరు చెప్పండి చర్చకు నేను వస్తా ప్లేస్, టైమ్ చెప్పండి నేను చర్చకు వస్తా అని వైసీపీ నాయకులకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరిగి సవాల్ విసిరారు.

## పేషెంట్లపై ఆర్థిక భారం వేస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కార్పొరేట్ ఆసుపత్రులకు ఆదేశం



శ్రీకాకుళం,మహానాడు:
డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద వైద్యం తీసుకొనే పెషెంట్లపై ఆర్థిక భారం వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలను ఆదేశించారు.

కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి పేషెంట్ల నుండి ఏ విధమైన నగదు వసూలు చేయకుండా వైద్యం చేయడంపై కార్పొరేట్ ఆసుపత్రులతో శనివారం ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేషెంట్లపై ఆర్థిక భారం వేయకుండా నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించాలన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఆసుపత్రుల్లో చేరే పేషెంట్లకు నాణ్యమైన, మెరుగైన వైద్యం అందించే బాధ్యత ఆరోగ్య మిత్ర బాధ్యత వహించాలన్నారు. పేషెంట్స్ ఎవరైనా ఫిర్యాదు చేస్తే సమావేశం రోజున సమావేశానికి ఫిర్యాదు చేసే పేషెంట్లను కూడా పిలవాలని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కో ఆర్డినేటర్‌ను ఆదేశించారు.

డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్ పొగిరి ప్రకాశరావు మాట్లాడుతూ ఆసుపత్రుల్లో పేషెంట్లకు వైద్య పరీక్షలు చేసే చార్జీలు డిసిప్లే చేయాలన్నారు. సెకండరీ పరీక్షలకు పేషెంట్ల నుండి నగదు వసూలు చేయరాదని చెప్పారు. ఫైర్, బయోమెడికల్ వేస్టేజ్మేనేజ్మెంట్‌లపై కలెక్టర్ ఆరా తీయగా రెయిన్బో కి ఇస్తున్నట్లు ప్రకాశరావు తెలిపారు.

పేషెంట్లు ఆసుపత్రులకు వైద్యం నిమిత్తం వస్తే అక్కడ ఆ వైద్యం లేకపోతే ఎక్కడైతే ట్రీట్ మెంట్ ఇస్తారో ఆ ఆసుపత్రుల పేర్లు ఖచ్చితంగా తెలిపాలన్నారు. భోజనం మెనూలో పాలు, పళ్లు ఉన్నట్లు చూడాలని చెప్పారు. 108 సర్వీసులను పక్కాగా వినియోగించాలని వివరించారు. వివిధ ఆసుపత్రులపై ఫిర్యాదులు గూర్చి ఆయన ఆడుగగా ఫిర్యాదులపై కో ఆర్డినేటర్ కలెక్టర్‌కు వివరించారు.

ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీకాంత్, కార్పొరేట్ ఆసుపత్రులకు సంబం ధించి ప్రతినిధులు జెమ్స్ నుండి జనరల్ మేనేజర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, కిమ్స్ నుండి సోమేశ్వరరావు, మెడికవర్ నుండి మేనేజర్ శివ కుమార్, తదితర ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ,మహానాడు:
గత వైకాపా ప్రభుత్వంలో విజయవాడ నగరంలో ఎక్కడా కూడా సైడ్ డ్రైన్స్లో సిల్టు తొలగించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఫలితంగా డ్రైన్స్ పూడుకుపోయి రోడ్లు మీదకు పొంగుతున్నాయని శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. శనివారం ఉదయం 7వ డివిజన్ మొగల్రాజపురం గుమ్మడివారి వీధిలో పాడైపోయిన డ్రెయిన్లను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి డ్రైనేజీ లోని పూడికలను తీయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ అధికారులకు డ్రైనేజీ సమస్యలను తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని గద్దె రామమోహన్ అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజల వద్ద నుంచి చెత్తకు పన్ను వసూలు చేయడంలో చూపిన శ్రద్ధ డ్రైనేజీల క్లీనింగ్ పై పెట్టిఉంటే నగరంలో డ్రైనేజీ సమస్య ఉండేది కాదన్నారు.

విజయవాడ నగరంలో ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ శ్రీనివాసరావు, అన్నే వీరభోగ వసంత రాయులు, దోమకొండ రవి, మాదాల మల్లిఖార్జునరావు తదితరులు ఉన్నారు.

## ఎన్‌టిపిసి- హిందూజా పవర్ ప్లాంట్‌లను సందర్శించిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

పరవాడ,మహానాడు:
అనకాపల్లి జిల్లా పరవాడలో ఉన్న ఎన్ టి పి సి మరియు హిందూజా పవర్ ప్లాంట్ లను అనకాపల్లి ఎంపీ మరియు పెందుర్తి ఎమ్మెల్యే సందర్శించి యాజమాన్యంతో చర్చలు జరిపారు. స్థానికంగా ఉన్న పలు సమస్యల గురించి సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం, ఎం.పీ సీ.ఎం రమేష్ మాట్లాడుతూ..

పవర్ ప్లాంట్ల నుండి వచ్చే యాష్ పాండ్, దుమ్ము దూళి నుండి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం అన్నారు.

పాలవలస, దేవాడ, నమ్మి దొడ్డి, తదితర గ్రామాల ప్రజల నుండి వినతులు స్వీకరించి హిందూజా లోని స్థానిక యువతకు ఉపాధి వచ్చేలా యాజమాన్యం తో మరోసారి చర్చలు జరుపుతాం అన్నారు. పరిసర గ్రామాల ప్రజలకు వ్యాధులు రాకుండా భద్రత చర్యలు తీసుకోవాలని యాజమాన్యలకు తెలియజేసాం అన్నారు.

హిందూజా కి రైల్వే లైన్ లేకపోవడం పలు ఇబ్బందులు ఉన్నాయి అని యాజమాన్యం వారు తెలియజేశారు. రైల్వే లైన్ వస్తే స్థానికంగ పొల్యూషన్ తగ్గుతుందని అందుకు గాను కేంద్రం తో చర్చిస్తామన్నారు. ఫార్మా మరియు పరిశ్రమలలో



ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకునేందుకు వారం రోజులపాటు అన్ని కంపెనీలకు స్వయంగా స్థానిక ప్రజా ప్రతినిధులుతో వెళ్లి పరిశీలిస్తాం అన్నారు. పర్యటనలో స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల ఆక్రమణపై సమాచారం ఇవ్వండి

- మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మహానాడు:
ప్రకృతి,పర్యావరణాన్ని కాపాడాలని జంట నగరాలతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైతే చెరువులు ఆక్రమణకు గురయ్యాయానే సమాచారం ఆ స్థానిక ప్రజలకు తెలిస్తే దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకురండి.రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి.

ఎంత పెద్దవాళ్లు ఉన్న చెరువులు, కుంటలు ఆక్రమణకు గురైతే అక్కడ సంబంధిత అధికారులు వచ్చి చర్యలు తీసుకుంటారు. ఈరోజు సమాజంలో మన బాధ్యతగా మనం భవిష్యత్ తరాలకు ఇచ్చే వరం ఇది.

మీ ప్రాంతంలో ఎక్కడ అర్టిఏ ద్వారా తీసుకున్న పూర్వీకుల దగ్గర నుండి వచ్చిన వారసత్వపు చెరువులు ఎక్కడెక్కడ ఉన్నయో చెరువులు ఆక్రమణకు గురైతే ఎంత పెద్ద వారైనా ఏ పార్టీ వారైనా సమాచారాన్ని ప్రభుత్వానికి పిర్యాదు చేయండి. ముఖ్యంగా హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా హైదరాబాద్ చెరువుల పరిరక్షణకు జరుగుతున్న కార్యక్రమంలో జంట నగరాల్లో హైదరాబాద్, రంగారెడ్డి ప్రజలు ప్రకృతిని భవిష్యత్ తరానికి చెరువులను కాపాడుకోవడానికి ఈ ప్రక్రియలో స్వచ్ఛందంగా మీ ప్రాంతంలోని చెరువులను రక్షించుకోవడానికి ముందుకు రావాలి.

ప్రభుత్వం ఎవరి మీద కక్ష పూరితంగా , వ్యక్తిగతంగా ఉద్దేశ్య పూర్వకంగా వ్యక్తుల మీద పార్టీల మీద జరుగుతున్న పోరాటం కాదు. ప్రభుత్వం పరివర్తన తేవాలని చేస్తున్న చర్య. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో తీసుకున్న చర్య. ఎక్కడెక్కడైతే చెరువుల ఆక్రమణకు గురయ్యాయో అక్కడ సమాచారం ఇవ్వాలి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 25, ఆగస్టు 2024

# వేర్పాటువాదానికి కాంగ్రెస్ మద్దతు!

- **నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి**

హైదరాబాద్, మహానాడు:
కాంగ్రెస్ పార్టీ వేర్పాటువాదానికి మద్దతు పలుకుతోందని భారతీయ జనతాపార్టీ(బీజేపీ) ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి నిప్పులు చెరిగారు. ఈ మేరకు ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. పదే పదే దేశ ఐక్యతను, భద్రతను పణంగా పెట్టి అధికార దాహం తీర్చుకున్న కాంగ్రెస్ పార్టీ.. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో అబ్దుల్లా కుటుంబానికి చెందిన 'నేషనల్ కాన్ఫరెన్స్'తో పొత్తు పెట్టుకోవడం ద్వారా మరోసారి తన కుటిల ఉద్దేశాలను బయటపెట్టిందన్నారు.

నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి నల్లమిల్లి.. రాహుల్ గాంధీకి 10 ప్రశ్నలు సంధించారు.

- జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక జెండాపై నేషనల్ కాన్ఫరెన్స్ వాగ్దానానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా?
- ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ పునరుద్ధరణకు జేకేఎన్‌సీ నిర్ణయానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందా, తద్వారా జమ్మూ కాశ్మీర్‌ను తిరిగి అశాంతి, తీవ్రవాద యుగంలోకి నెడుతుందా?
- కాశ్మీర్ యువతతో కాకుండా పాకిస్థాన్‌తో చర్చలు జరపడం ద్వారా మళ్లీ వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడాన్ని కాంగ్రెస్ సమర్థిస్తుందా?
- పాకిస్తాన్‌తో 'ఎల్‌ఓసి ట్రేడ్' ప్రారంభించాలని, తద్వారా సరిహద్దు వెంబడి ఉగ్రవాదాన్ని, దాని పర్యావరణ వ్యవస్థను పెంచి పోషించాలనే నేషనల్ కాన్ఫరెన్స్ నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ మద్దతు ఇస్తున్నారా?
- తీవ్రవాదం, రాళ్లదాడిలో పాల్గొన్న వారి బంధువులను



తిరిగి ప్రభుత్వ ఉద్యోగాల్లోకి చేర్చుకోవడానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా?
- కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరిని కూటమి బట్టబయలు చేసింది. దళితులు, గుజ్జర్లు, బకర్వాల్‌లు, పహాడీ వర్గాలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని, తద్వారా వారికి అన్యాయం చేస్తామన్న జేకేఎన్‌సీ వాగ్దానానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా?
- 'శంకరాచార్య కొండ'ను 'తఖ్త్-ఎ-సులేమాన్'గా, 'హరి కొండ'ను 'కోహ్-ఎ-మారన్'గా పిలవాలని కాంగ్రెస్ కోరుకుంటుందా?
- జమ్మూ కాశ్మీర్ ఆర్థిక వ్యవస్థను తిరిగి అవినీతిలోకి నెట్టి పాకిస్తాన్ మద్దతు ఉన్న కుటుంబాలకు అప్పగించే రాజకీయాలకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా?
- జేకేఎన్‌సీ జమ్మూ, లోయ మధ్య వివక్ష రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందా?
- కాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే జేకేఎన్‌సీ విభజన రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ మద్దతు ఇస్తున్నారా?

# అన్నా క్యాంటీన్‌లో అల్పాహారం స్వీకరించిన ఎంపీ, ఎమ్మెల్యే

ఏలూరు, మహానాడు:
ఏలూరు ఆర్ ఆర్ పేటలోని అన్నా క్యాంటీన్ ను శనివారం ఉదయం ఎంపీ పుట్టా మహేష్ కుమార్, స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి సందర్శించి, అల్పాహారం



స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ క్యాంటీన్ లో ఆహార పదార్థాలు రుచికరంగా ఉన్నాయన్నారు. ఏలూరులో 4, నూజివీడులో 1 అన్న కాంటీన్లను ప్రారంభించారని, త్వరలో జంగారెడ్డిగూడెంలో కూడా ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించారని, మరో 103 వచ్చే నెలాఖరు నాటికి ప్రారంభిస్తామన్నారు. అందుకు ఏటా రాష్ట్ర ప్రభుత్వం 236 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం 5 రూపాయలకే అందిస్తున్నామన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు ఉపయోగపడతాయన్నారు.

పేదలు, రైతుల సంక్షేమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ పేదలకు పట్టెడన్నం పెట్టడానికే అన్నా క్యాంటీన్లు పెట్టామన్నారు.

జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు రూ: 50 వేలు, దాకారపు రాజేశ్వరరావు రూ. 50 వేలు అన్నా క్యాంటీన్లకు విరాళం ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆర్ డి బలరామ్ ఎస్ ఎమ్ ఆర్ పెదబాబు, దాసరి ఆంజనేయులు, చోడే వెంకటరత్నం, ఆర్నేపల్లి తిరుపతి, మాగంటి హేమసుందర్, పిలారిశెట్టి సురేష్, మాగంటి ప్రభాకర్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్డు రోజులు!

**కొనుగోలుకు నోచుకోని లక్షలాది కార్లు**

న్యూఢిల్లీ,మహానాడు:
కార్లకు గడ్డు రోజులు దాపురించాయి. భారత్‌లో లక్షలాది కార్లు కొనుగోలుకు నోచుకోకుండా గోదాంల్లో నిల్వ ఉండిపోయాయి. దేశవ్యాప్తంగా డీలర్ల వద్ద ప్రస్తుతం రూ.73,000 కోట్ల విలువైన ఏడు లక్షలకు పైగా అమ్ముడుపోని కార్లు ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏడీఏ) తెలిపింది. జూలై ప్రారంభంలో 65-67 రోజులుగా ఉన్న వాహనాల నిల్వ వ్యవధి ప్రస్తుతం 70-75 రోజులకు పెరిగిందని పేర్కొంది.



'కొనుగోళ్ళు తగ్గడమే దీనికి కారణం, ఇది డీలర్ స్థిరత్వానికి ప్రమాదాన్ని కలిగిస్తుంది' అని ఎఫ్ఏడీఏ అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు.

# ఆరోగ్యాన్ని మించిన సంపద లేదు

- **ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు**

గుంటూరు, మహానాడు:
ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని, స్వచ్ఛంద సేవా సంస్థల వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించగలిగితే గ్రామీణ ఆరోగ్య ప్రమాణాలు మెరుగవుతాయని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. గుంటూరులోని ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మానవత, కొరిటాల ఇందిర శేషగిరిరావు ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ అందిస్తున్న సేవలను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అన్ని శాఖలు ఈ కృషిని కొనసాగించాలన్నారు. గుంటూరు నగరంలో గల కొరిటెపాడులో ప్రజా ప్రయోజనర్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ అభినందించారు.






జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ సేవా రంగాల్లో ఉండాల్సిన విద్య, వైద్యం కార్పొరేటీకరనకు గురవ్వడం వల్ల పేదలు అప్పుల పాలవుతున్నారని, ఈ పరిస్థితుల్లో వైద్య శిబిరాల నిర్వహణతో ఊరట కలిగిస్తున్నాయన్నారు. బ్యాంకు మేనేజర్ కోటా బుల్లి కుమార్ మాట్లాడుతూ అతి తక్కువ వడ్డీ రేట్లతో విద్యా రుణాలు అందిస్తూ పేద ప్రజలకు తోడ్పాటు అందిస్తున్నట్టు తెలిపారు. వైద్య శిబిరానికి డాక్టర్ పాటి బండ్ల శివాజీ, డాక్టర్ పి. ప్రసన్న కుమార్, డాక్టర్ ఎన్. వి.పద్మజ, శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బంది హాజరై 150 మంది రోగులకు సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొరిటాల శేషగిరిరావు, ఇందిర, మానవత చైర్మన్ పావులూరి రమేష్, అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి కె.సతీష్, టి.ధనంజయ రెడ్డి, బ్యాంక్ కమిటీ మెంబర్స్ కోట మాల్యాద్రి, ఎస్.లక్ష్మీ సుజాత, కె.రమణ బాబు, ఎన్ .సాంబశివరావు, వి.సుబ్రహ్మణ్యం, గురవా రెడ్డి, లక్ష్మీ సామ్రాజ్యం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలతో మంగళగిరి వాసుల బెంబేలు

(వాసు)

మంగళగిరి, మహానాడు: వీధి కుక్కలతో మంగళగిరి వాసులు బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నిడమర్రు రోడ్డు వద్ద గల అరవింద స్కూల్ గేటు దగ్గర స్కూలుకు వెళ్లి వచ్చే సమయంలో పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రోడ్లపై గుంపులు, గుంపులుగా సంచరిస్తూ పాదచారులను ద్విచక్ర వాహనదారులపై దాడి చేస్తున్నాయని నగరవాసులు భయందోళనకు గురవుతున్నారు. ప్రధాన రహదారులతోపాటు చిన్న చిన్న గల్లీ రోడ్లలో అధికంగా ఉంటూ వీటి చూసి భయపడుతున్న చిన్నారులను వెంటబడి కరుస్తున్నాయి దీంతో నగరంలో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ఆత్మకూరు ప్రాంతంలో చిన్నారులను కరవడం వల్ల ఆస్పత్రి పాలై చికిత్స పొందాల్సిన పరిస్థితి వచ్చిందని ఆ ప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు.

మంగళగిరి బాప్టిస్ట్ పేట, భార్గవ్ పేట, పాత మంగళగిరి, కొత్తపేట, బ్యాంక్ కాలనీ, పార్క్ రోడ్డు, ద్వారకా నగర్, ఇందిరా నగర్, పాత మంగళగిరి, మంగళగిరి నగరంలోని అన్ని ప్రాంతాలలో గుంపులు గుంపులుగా వీధి కుక్కలు రోడ్డుపైకి చేరి అరవటం, పోట్లాటుకుంటూ అదే సమయంలో పాదచారులు మోటార్ బైక్ పై వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యపై దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.



# కాంగ్రెస్ నోట అబద్ధాల మాట!

- **బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు**

హైదరాబాద్, మహానాడు:
కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఎక్కడికక్కడే అబద్ధాలను ప్రచారం చేస్తూ లబ్ధి పొందడమే పనిగా పెట్టుకుందని, స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ కుటుంబం మాత్రమే పోరాటం చేసిందని అసత్యపు ప్రచారాలు చేస్తోందని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ మేరకు ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాహుల్ కుటుంబం... గాంధీ వారసులు కాకపోయినా, రాజకీయ అవసరాల కోసం గాంధీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, వారి అనుచర బృందం బీజేపీకి వ్యతిరేకంగా విస్తృతంగా అబద్ధాలు ప్రచారం చేశారు. బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేనంటూ అసత్య ప్రచారాన్ని చేసి బీజేపీని వెనక్కినెట్టే ప్రయత్నం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ కుంభకోణాలు, అవినీతికి వ్యతిరేకంగా ప్రజల్లోకి వెళ్లి పోరాటం చేసింది బీజేపీ మాత్రమే. అయితే, అబద్ధపు ప్రచారంతో కాంగ్రెస్ కుట్ర చేసి లబ్ధి పొందింది.

లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం లేదని, అందుకు లోపాయికార ఒప్పందమే కారణమంటూ కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా అబద్ధాలు ప్రచారం చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో 6 గ్యారంటీలు ప్రకటించి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు.. 8 నెలలు గడిచినా ఇప్పటివరకు ఏ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. రూ. 2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేస్తామని



చెప్పిన రేవంత్ రెడ్డి, సగం మంది రైతులకు కూడా చేయకుండా మోసం చేశారు. రైతు రుణాల మాఫీకి రూ. 79 వేల కోట్ల రూపాయల బడ్జెట్ అవసరం కాగా, కేవలం రూ. 17,900 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది.

రైతులకు అనేక హామీలిచ్చి అమలు చేయకుండా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. పార్లమెంటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని భావించి, రేవంత్ రెడ్డి బీజేపీపై భయంకరంగా దుష్ప్రచారం చేశారు.

ఇది ప్రజాస్వామ్యంలో మంచి పరిణామం కాదు. ఎన్నికల ప్రచారం సాకుతో అడ్డగోలు మాటలతో, తప్పుడు ఆరోపణలు, అవాస్తవాలు ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు. కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాలను న్యాయపరంగా ఎదుర్కొంటాం.

# మొక్కలు పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించండి

- **టీడీపీ 'దర్శి' ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి**

దొనకొండ, మహానాడు:
మొక్కలను పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన దొనకొండలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని డాక్టర్ లక్ష్మి చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాపాలన అందించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళ వలె ముందుకు తీసుకెళుతున్నారు. కొద్దిరోజుల పాలనలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజారంజకంగా పాలన అందిస్తున్నారని తెలిపారు. ఇందుకు తోడు ప్రకృతి కరుణించింది. వర్షాలు సకాలంలో కురిశాయి.

డ్యాంలు నిండాయి. రైతులకు కూడా మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ సీజన్లో భవిష్యత్తు తరాల ఆరోగ్యం కోసం ప్రకృతిని పరిరక్షించేందుకు మొక్కల పెంపకాన్ని అందరూ ప్రోత్సహించాలని కోరారు. ఒక యజ్ఞం వలె ప్రతి ఇంట్లో, ప్రతి పల్లెలో, ప్రతి వీధిలో మొక్కలు పెంచే మహొన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. మీ ఇంట్లో మీ బిడ్డ జన్మించిన మీ బర్తడే జరుపుకున్న ఇలా ఏ వేడుకైనా గుర్తుగా ఒక మొక్క నాటి ఆ



మొక్కను మన ఆరోగ్యం కోసం పెంచుకొని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు.

దర్శి నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో, ప్రతి మండల కేంద్రంలో దర్శి పట్టణంలో మొక్కలు పెంచే కార్యక్రమానికి అందరూ శ్రీకారం చుట్టాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దొనకొండ మండల టీడీపీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వర రావు, దర్శి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, దొనకొండ గ్రామ సర్పంచ్ కొంగలేటి గ్రేస్ లక్ష్మీ కుమారి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

***కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు ఆంధ్ర ప్రదేశ్ లో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదిక సమర్పించిన రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్.***

***భారత్ నెట్ ప్రాజెక్టును మరింత విస్తృతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని కోరిన సురేష్ కుమార్.***

***ఎ.పి. ఫైబర్ నెట్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ కూడా పాల్గొన్నారు.***



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 25, ఆగస్టు 2024

# పలాసలో పాఠశాల విద్యార్థినిలకు లైంగిక వేధింపులు

శ్రీకాకుళం, మహానాడు: కాశీబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు అదే అదే తరగతికి చదువుతున్న ఓ విద్యార్థి లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని దృష్టికి తీసుకెళ్లినా... లైంగిక వేధింపులపై స్పందించకపోవడంతో విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు దృష్టికి తీసుకెళ్లారు.


ఇదే విషయంపై విద్యార్థినుల తల్లిదండ్రులు పాఠ శాలకు చేరుకొని ప్రధానోపాధ్యాయుడిని నిలదీశారు. అనం తరం వారు మాట్లాడుతూ... ఆడపిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై ఫిర్యాదు అందినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం దారుణం అన్నారు. తక్షణమే ఆ విద్యార్థిపై



చట్టపరంగా చర్యలు తీసుకుని ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని కోరారు.

## ఎన్ కన్వెన్షన్ కూల్చివేత బాధాకరం

- సినీ నటుడు నాగార్జున



హైదరాబాద్, మహానాడు: ప్రభుత్వ చెరువును ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారన్న ఆరోపణల నేపథ్యంలో సినీ నటుడు నాగార్జునకు చెందిన ఆ కట్టడాన్ని హైడ్రా విభాగం కూల్చివేసింది. ఈ చర్యపై నాగార్జున ఒక ప్రకటన విడుదల చేశారు. స్టే ఆర్డర్‌లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేయడం బాధా కరం. మా ప్రతిష్ఠను కాపాడటం కోసం, కొన్ని వాస్తవాలను తెలియజేయడం కోసం, చట్టాన్ని ఉల్లంఘించేలా మేము ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలుపుట కొరకు ఈ ప్రకటనను జారీ చేయడం సరైనదని నేను భావించాను.

ఆ భూమి పట్టా భూమి. ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదు. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిది. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేయబడింది. స్పష్టంగా చెప్పాలంటే, కూల్చివేత తప్పుడు సమాచారంతో లేదా చట్ట విరుద్ధంగా జరిగింది. శనివారం ఉదయం కూల్చివేతకు ముందు మాకు ఎలాంటి నోటీసు జారీ చేయలేదు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలా చేయడం సరికాదు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కోర్టు నాకు వ్యతిరేకంగా తీర్పునిస్తే, కూల్చివేత నేనే నిర్వహించి ఉండేవాడిని. తాజా పరిణామాల వల్ల, మేము ఆక్రమణలు చేశామని, తప్పుడు నిర్మాణాలు చేపట్టామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్ళే అవకాశముంది. ఆ అభిప్రాయాన్ని పోగొట్టాలనేదే మా ప్రధాన ఉద్దేశం. అధికారులు చేసిన ఈ చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా మేం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అక్కడ మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని ఆ ప్రకటనలో తెలిపారు.

## నెరవేరిన సీఎం హామీ..


- ఇద్దరికి ఎలక్ట్రిక్ స్కూటర్ల పంపిణీ

అమలాపురం, మహానాడు: వానపల్లి గ్రామ సభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఇద్దరు వ్యక్తులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందాయి. ఒక్కొక్క ఎలక్ట్రిక్ స్కూటర్ ఖరీదు1.5 లక్షలు. అమలాపురం కలెక్టరేట్ లో స్కూటర్లను కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయన



ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఎలక్ట్రిక్ స్కూటర్లను పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇద్దరు వ్యక్తులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామ పంచాయతీ సంఘంపాలెం కు చెందిన ఇళ్ల భగవాన్(దివ్యాంగుడు), కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి నాగమల్లేశ్వర కిరణ్‌కు వీటిని పంపిణీ చేసినట్టు కలెక్టర్ తెలిపారు. వీరిరువురికి జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి సక్రమంగా డ్రైవింగ్ చేస్తున్నారని నిర్ధారణకు వచ్చిన తర్వాత వారు కోరిన రంగు గల స్కూటర్లను అందజేశామన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. రోడ్డు నియ మాలను పాటించాలని సూచించారు. కాగా, లబ్ధిదారులు తమపై దయతో అడగగానే ఎలక్ట్రిక్ స్కూటర్లను ఇస్తామని హామీ ఇచ్చిన మరుసటిరోజే అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, కొత్తపేట రెవిన్యూ డివిజనల్ అధికారి వి.సత్య నారాయణ, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



న్యూ ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు.



## దాతల దాతృత్వంతో పల్లెల్లో ప్రగతి వెలుగులు

- మారెళ్ళలో పవర్ జనరేటర్ ప్లాంట్ ప్రారంభం
- సినీనటుడు అశోక్ కుమార్ ఔదార్యం

మరెళ్ల, మహానాడు: దాతల దాతృత్వంతో పల్లెల్లో ప్రగతి వెలుగులు నిండుతున్నాయని, ఇందుకు కూటమి ప్రభుత్వం సహకరిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి



రవికుమార్, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పరుచూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ముండ్లమూరు మండలం మారెళ్ళ గ్రామంలో ప్రముఖ సినీ నటుడు అశోక్ కుమార్ సహకారంతో సోలార్ పవర్ జనరేటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి వీరు ముఖ్యఅతిథులు విచ్చేసి, మాట్లాడారు. అశోక్ కుమార్ మారెళ్ళ గ్రామాన్ని ఎంపిక చేసుకొని పవర్ జనరేటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం ఆయన దాతృత్వానికి నిదర్శనమని వెల్లడించారు. వివిధ రంగాలలో అభివృద్ధి చెందిన అనేకమంది ప్రముఖులు అశోక్ కుమార్ బాటలో పయనించాలని కోరారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు గ్రామ సభలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించి అభివృద్ధికి సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## సాధారణ బదిలీల్లో ఆ ఉద్యోగులకు మినహాయింపు

- ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఏపీజేఏసీ హర్షం

అమరావతి, మహానాడు: రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం ఉద్యోగుల సాధారణ బదిలీలు జరుగుతున్నాయని 2025 మార్చి 31 లోపు పదవి విరమణ చేసే ఉద్యోగులందరికీ ఈ బదిలీల నుండి మినహాయింపు ప్రభుత్వం ఇచ్చిందని ఏపీజేఏసీ అమరావతి తెలిపింది. ప్రభుత్వం నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసింది. దీనికి సంబం ధించి శనివారం ప్రభుత్వం జీవోను విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిసెట్టి దామోదర్ రావు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల ఉత్తర్వుల్లో సంవత్సరం లోపు పదవీ విరామం (రిటైర్) పొందే ఉద్యోగులకు బదిలీల నుండి మినహాయింపు ఇవ్వలేదని, దానివలన 62 సంవత్సరాల వయసులో అనేక శారీరక జబ్బులతో (షుగర్, బీపీ, హార్ట్ పేషంట్స్ ) ఉన్న వారు తీవ్ర ఇబ్బందులకు గురికావడమే కాకుండా, వారి పెన్షన్ పేపర్లు ఆరు మాసాలు ముందుగా తయారు చేసుకునే వెసులుబాటు ఉండదని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినట్టు తెలిపారు. ఏపీ జేఏసీ అమరావతి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం 31.03.2025 లోపు పదవీ విరమణ పొందే ఉద్యోగులందరికీ ప్రస్తుత సాధారణ బదిలీల నుండి మినహాయింపు ఇచ్చిందని పేర్కొన్నారు.

## అధికారం కోసమే మతతత్వ పార్టీతో కాంగ్రెస్ పొత్తు!

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ



విజయవాడ, మహానాడు: అధికారం కోసమే మతతత్వ పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుందని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ దుమ్మెత్తిపోశారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. జమ్ము కాశ్మీర్‌లో కాంగ్రెస్... నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకుంది. 370 ఆర్టికల్ తిరిగి తీసుకొస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ అంటుంది. కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తోంది. దేశ సమగ్రతకు భంగం కలిగించేలా కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోంది. తీవ్రవాదులకు మద్దతిచ్చే పార్టీలతో కాంగ్రెస్ ఎన్నికల పొత్తు పెట్టుకుంది. రాహుల్ గాంధీ పొత్తుపై సమాధానం చెప్పాలి. పదే పదే దేశ ఐక్యతను, భద్రతను పణంగా పెట్టి అధికార దాహం తీర్చుకున్న కాంగ్రెస్ పార్టీ.... జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో అబ్దుల్లా కుటుంబానికి చెందిన 'నేషనల్ కాన్ఫరెన్స్'తో పొత్తు పెట్టుకోవడం ద్వారా మరోసారి తన కుటిల ఉద్దేశాలను బయటపెట్టింది.

## తిరుపతి మేయర్ సీటుపై కూటమి సర్కార్ ఫోకస్?

(వివి శ్రీనివాస్ బత్తిన)



అమరావతి, మహానాడు: అప్పుడు ఓడాం.. ఇప్పుడు పవర్ లో ఉన్నాం.. దెబ్బకు దెబ్బ వైసీపీ అబ్బ అనాల్సిందే.. ఇదే కసితో ఉంది కూటమి. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలను లైట్ తీసుకున్న టీడీపీ.. ఇప్పుడు ఒక్కో మున్సిపాలి టీ, కార్పొరేషన్, జెడ్పీలో జెండా పాతేందుకు పక్కా ప్లాన్ అమలు చేస్తోంది. వస్తాం సర్ తీసుకోండి అంటున్నా.. అందరికీ కండువా వేయడం లేదు. అవసరం ఉన్నా, వారి మద్దతు తప్పనిసరి అయినా గతం సర్కార్ హయాంలో ఓవర్ చేసిన వారిని పక్కకు పెట్టేస్తోంది టీడీపీ. కడప జెడ్పీ పీఠంపై ఆపరేషన్ కంటిన్యూ చేస్తూనే తిరుపతి మేయర్ సీటుపై ఫోకస్ పెట్టింది సైకిల్ పార్టీ.

### టీడీపీ, జనసేనలో చేరేందుకు వైసీపీ కార్పొరేటర్లు రెడీ..?

అది మేయర్ పీఠమైనా.. మున్సిపల్ చైర్మన్ అయి నా.. జడ్పీ కుర్చీ అయినా మనదే అయి ఉండాలం టోంది కూటమి సర్కార్. ఓడిన కసితో పాగా వేసి మరీ తీసుకోవాలని ఫిక్స్ అయింది. మాటలు లేవు, మాట్లాడుకోవడాలు అసలే లేవంటూ తిరుపతి కార్పొరేషన్‌లో అసలైన రాజకీయానికి తెరలేపింది.

తిరుపతి మేయర్ పదవి ప్రస్తుతం వైసీపీ చేతిలో ఉంది. డిప్యూటీ మేయర్ పీఠం ఖాళీ ఉంది. దీంతో కౌన్సిల్‌పై ఆధిపత్యం కోసం కూటమి నేతలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అందుకు తగ్గట్టుగా నే పెద్ద సంఖ్యలో వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ- జన సేనలో చేరేందుకు రెడీ అవుతున్నారు.



## బాపట్లలో 20 మంది విద్యార్థులకు అస్వస్థత

బాపట్ల, మహానాడు: కాఫీ పొడిలో నిమ్మకాయ కలిపిన మిశ్రమాన్ని తాగిన 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. బాపట్లలో ఓ పాఠశాలలో ఆరో తరగతి చదివే విద్యార్థిని తోటి విద్యార్థులకు కాఫీ పొడిలో నిమ్మకాయ కలిపి ఇచ్చింది. దీంతో ఆ మిశ్రమం తాగిన 20 మంది విద్యార్థులు అస్వస్థకు గురై బాపట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. జిల్లా డిప్యూటీ కలెక్టర్ విద్యార్థులను పరామర్శించారు.



## రోడ్ల పనులకు ఎమ్మెల్యే కన్నా శంకుస్థాపన

సత్తెనపల్లి, మహానాడు: సత్తనపల్లి రూరల్ మండలం అబ్బూరు గ్రామంలో సీసీ రోడ్ల పనులకు శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు, వివిధ హోదాల్లో ఉన్న నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 25, ఆగస్టు 2024

## తుగ్లక్ జగన్మోహన్ రెడ్డి అమర్చిన స్మార్ట్ మీటర్లు తొలగించాలి

- సీఎంకు 9 అంశాలతో మాజీ మంత్రి వడ్డే లేఖ!

విజయవాడ,
సీఎం చంద్రబాబు నాయుడికి తొమ్మిది అంశాలతో కూడిన లేఖను మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరావు రాశారు. ఈ మేరకు ఆయన శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజధాని నిర్మాణం కోసం 33 వేల ఎకరాల భూమి అవసరం లేదు, రియల్ ఎస్టేట్ వాళ్లకి వ్యాపారం చేసుకోవడానికి రాజధాని భూములు చక్కగా ఉపయోగపడుతున్నాయి... ఇప్పటికైనా అమరావతి రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు సీఆర్డీఏ చేసిన అగ్రిమెంట్ ప్రకారం మెరుగైన సదుపాయాలు కల్పించాలి.. సమయం వృథా చేయకుండా రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి... రాజధాని అభివృద్ధి కోసం 15 వేల కోట్లు అప్పుగా ఇస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రకటించడం సమంజసం కాదు.. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచిన దేశంలో అభివృద్ధి కాని రాష్ట్రాలకు ఇంకా ఉన్నాయి వాటికి తప్పనిసరిగా ప్రత్యేక



హెూదా కల్పించాలి.. విభజన హామీ ప్రకారం ఆంధ్రప్రదేశ్ కు తక్షణమే ప్రత్యేక హెూదా కల్పించాలి.. ప్రతియేటా ఒక పర్యాయం రైతులకు రుణమాఫీ చేయాలి.. తుగ్లక్ జగన్మోహన్ రెడ్డి తన హయాంలో విద్యుత్ మోటార్లు అమర్చిన స్మార్ట్ మీటర్లు నేటి కూటమి ప్రభుత్వం తక్షణమే తీసేయాలి.



## జగన్... శవ రాజకీయాలు వద్దు

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

శాఖపట్నం, మహానాడు:
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు మానుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హితవు పలికారు. నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఉదయం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం అనకాపల్లి వచ్చిన జగన్ ఇష్టమొచ్చినట్టు మాట్లాడారన్నారు.

రాజకీయపరమైన విమర్శలు చేశారని, కాని ప్రభుత్వం తన బాధ్యతను సక్రమంగా నిర్వహించిందని స్పష్టం చేశారు. కేజీహెచ్ దగ్గర వైసీపీ నేతలు బాధితులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, లీగల్ హెయిర్ లేకుండా చెక్కులు ఇవ్వరని వైసీపీ నేతలకు తెలియదా అని నిలదీశారు. సీఎం చంద్రబాబు స్వయంగా వచ్చి బాధితులను పరామర్శించారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమల్లో భద్రత లేదని ఎన్నోసార్లు చెప్పామని గుర్తు చేశారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం భద్రత గురుంచి పట్టించుకోలేదని, ఆ ఫలితమే ఎస్సెన్షియా ప్రమాదం అన్నారు. వైసీపీ నేతలు శవ రాజకీయాల మీద పుట్టి హత్యా రాజకీయాల మీద ఎదిగారని విమర్శించారు.

బాధితులను పరామర్శించేందుకొచ్చిన జగన్ నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ మూలాల శవ రాజకీయాలని, తండ్రి చనిపోతే అధికారం కోసం సంతకాలు చేశారని గుర్తు చేశారు. అలాగే 2019లో ఎన్నికలలో బాబాయి శవంతో రాజకీయం చేశారన్నారు. ప్రజల నమ్మకాన్ని అపహస్యం చేస్తూ స్టేట్ డిజాస్టర్‌కి చెందిన 1500 కోట్లు నిధుల్ని డైవర్ట్ చేశారని ఆరోపించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సేఫ్టీ ఆడిట్ పై ఫోకస్ పెడుతున్నామని స్పష్టం చేశారు.

ఎంపీ భరత్ మాట్లాడుతూ అబద్ధాలు 100 సార్లు చెపితే ప్రజలు నమ్మరని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. వైసీపీ హయాంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుని, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కంపెనీలపై దాడులకు ఉపయోగించారని ఆరోపించారు. విశాఖలో ప్రమాదాలు జరగడానికి వైసీపీ ప్రభుత్వ విధానాలే కారణం అని తెలిపారు.

ఎమ్మెల్యే వెలగపూడిరామకృష్ణబాబు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన కంపెనీకి జగన్ వెళ్లారా అంటూ, అసలు పాలిమర్స్ కంపెనీకి కనీసం వెళ్లలేదని ఆరోపించారు. ఏదీపడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరని జగన్ గుర్తుంచుకోవాలని, అందుకే గత ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, సీతంరాజు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఖర్చు 11 కోట్లు... కట్టింది 54 ఇళ్ళు

- జగనన్న కాలనీల్లో అవినీతి
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపణ

కందుకూరు, మహానాడు:
వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీలో భారీ దోపిడీ జరిగిందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. కందుకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సమస్యలను విన్నవించగా, వాటి పరిష్కారాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ

కందుకూరు మండలంలో 15 లేఅవుట్లు వేయగా... భూమి కొనుగోళ్ళు, చదును చేయడం లాంటి పనుల కోసం దాదాపు 8 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. మొత్తం 506 మంది లబ్ధిదారులకు ఇళ్ళు మంజూరు చేస్తే, కేవలం 54 ఇళ్ళు మాత్రమే కట్టారని అన్నారు. మొత్తంగా 11 కోట్లు ఖర్చు చేస్తే పది శాతం కూడా ఇళ్ళు నిర్మించలేదని చెప్పారు. మిగిలిన లబ్ధిదారులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో టిడ్కో ద్వారా చంద్రబాబు ఎంతోమంది పేదలకు సొంత ఇళ్ళు అందించారని, ప్రస్తుతం పట్టణంలో 2 సెంట్లు, పల్లెల్లో 3 సెంట్లు చొప్పున స్థలాలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.

క్రాప్ విధానంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, కౌలు రైతులకు కూడా ఈక్రాప్ సౌకర్యం ఈ ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు.











అలాగే 90 శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న గోకులం షెడ్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువుల బీమా పథకం పైన కూడా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో ఎంపీపీ ఇంటూరి సుశీల, జెడ్‌పీటీసీ తొట్టెంపూడి అనసూర్య, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ ఇక్బాల్, డిఎల్ పిఓ కృష్ణమోహన్, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## బీజేపీ ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగాలంటే సభ్యత్వాలు ఎంతో అవసరం

- ఎంపీ సీఎం రమేష్

విశాఖపట్నం, మహానాడు:
ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఏపీకి తీరని అన్యాయం చేసిందని, భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగాలంటే సభ్యత్వాలు ఎంతో అవసరమని తెలిపిన ఎంపీ సీఎం రమేష్ అన్నారు. ఇక్కడి మురళీనగర్ హైవేలో ఉన్న బొచ్చా కన్వెన్షన్ హాల్ లో శనివారం ఉదయం బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు విచ్చేశారు. ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదును నిర్లక్ష్యం చేయకుండా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేసేవారిని, పార్టీ పైన ఆసక్తి ఉన్నవారిని సభ్య లుగా తీసుకోవాలని కోరారు. ప్రజలకు బీజేపీ పార్టీ ప్రయో జనాలను, గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయలను వివరించి బీజేపీ పట్ల ఆకర్షితుల ఏవిధంగా నాయకుల కృషి చేయాలన్నారు. తాను అనకాపల్లితో పాటు విశాఖ జిల్లాలోనూ నాయకులు, కార్యకర్తలకు అందు బాటులో ఉంటానని తెలిపారు.

ఈ సందర్భంగా బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ అధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేసే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఫార్మా ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని జగన్మోహన్ రెడ్డి అనడం దుర్మార్గమని, ఈ ప్రమాదాన్ని జగన్మోహన్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, బాధితులు ఆశ్చర్యపోయే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షతగాత్రులను పరా మర్శించి నష్టపరిహారం అందజేశారని అన్నారు. పరిశ్రమలలో ప్రమాదాల పురావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష సమావేశం నిర్వహిస్తుందని తెలిపారు.

జగన్ గత ఐదేళ్లలో అన్నింటిలోనూ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజాధనంతో రుషికొండలో విలాసవంతమైన భవనాన్ని నిర్మించారని, రుషికొండ భవనాల వివరాలు తెలపమని ఏపీటీడీసీకి త్వరలో లేఖ రాస్తానని చెప్పారు. కాంగ్రెస్ దేశానికి చేస్తున్న దేశానికి చేస్తున్న నష్టాన్ని ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. జమ్మూ- కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ కాశ్మీర్‌లో రెండు జెండాలు ఉండాలని కోరుకుంటోందని అన్నారు. ఇది దేశప్రజలెవ్వరూ హర్షించరని అన్నారు. వారితో రాహుల్ గాంధీ కలిసి ఎన్నికలకు వెళ్లడం దుర్మార్గమని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు మాట్లాడుతూ విశాఖలో ఊహించని పరిణామాలను చూస్తు



న్నామని, పరిశ్రమల్లో ప్రమాదాలు పునరావృతం కాకూడదని అన్నారు. ఫార్మా ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి బాధితులను పరామర్శించారని, ఫార్మా కంపెనీలో ప్రమాదాలను సీఎం సీరియస్ గా తీసుకున్నారని చెప్పారు. ఉపాధి హామీ పథకంపై నిన్న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు జరిగాయని తెలిపారు. గత ఐదేళ్ల పాటు అవగాహన లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పరిపాలించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం రూ.800 కోట్లను గ్రామ పంచాయతీలకు విడుదల చేసిందని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని జగన్మోహన్ రెడ్డి నీరుగార్చారని సోము వీర్రాజు దుమ్మెత్తిపోశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్, పార్టీ రాష్ట్ర కోశాధికారి ఎం. నాగేంద్ర, పార్టీ జిల్లా ఇంచార్జి పుట్ట గంగయ్య, పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి ఎ.కేశవకాంత్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధ లక్ష్మీనారాయణ, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీ కుటుంబం సేవకు అంకితం

- ఎమ్మెల్యే జీవీ భార్య లీలావతి

నరసరావుపేట, మహానాడు:
మా కుటుంబం ప్రజా సేవకు అంకితమని, శివశక్తి ఫౌండేషన్ ద్వారా మా పిల్లల తరం కూడా ప్రజలకు సేవలు అందిస్తారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భార్య, శివశక్తి ఫౌండేషన్ చైర్మన్



గోనుగుంట్ల లీలావతి తెలిపారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాల్ లో శనివారం శివశక్తి ఫౌండేషన్, శంకర కంటి నేత్రాలయం సహకారంతో శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు, మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, ముఖ్యఅతిథిగా లీలావతి పాల్గొని కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ద్వారా 20 ఏళ్లుగా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని, 40 వేలకు పైగా కంటి శుక్ల ఆపరేషన్ చేయించి వృద్ధులకు కంటి చూపు ఇచ్చినట్టు తెలిపారు. అవ్వ తాతలకు కంటి ఆపరేషన్ చేయించి కంటి చూపుని ప్రసాదించే మహాభాగ్యాన్ని దేవుడు మాకు ప్రసాదించటం మా భాగ్యమన్నారు.

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ సేవనందించడం గొప్ప వరంగా భావిస్తున్నాని అన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా లక్షలాది మంది ప్రజలకు కళ్ళజోళ్ళ అందించినట్టు తెలిపారు. నేడు 900 మందికి పైగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న అవ్వతాతలకు కళ్ళజోళ్ళు, మందులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కాపాడుకోవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆమె కోరారు. కార్యక్రమంలో శంకర కంటి నేత్రాలయం వైద్యులు డాక్టర్ రుతుజ, డాక్టర్ దీక్ష గుప్తా, డాక్టర్ బిపిన్ రాహుల్, డాక్టర్ రితిక, సిబ్బంది, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ జీవీ రమణ రావు, టీడీపీ నాయకులు పటాన్ ఆయుబ్ ఖాన్, పి.సురేష్ బాబు సౌదాగర్ జానీ భాష, పువ్వాడ కృష్ణ, గంధం సుబ్బారావు, సాహేబా, ఇంకా శివశక్తి ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ గల విద్యార్థుల కోసం ప్రపంచం చూస్తోంది

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ నరసింహ

గుంటూరు, మహానాడు:
ప్రపంచం విభిన్న నైపుణ్యాలు కలిగిన విద్యార్థుల కోసం ఎదురు చూస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ అన్నారు. శనివారం చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరిగిన యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. గ్రాడ్యుయేట్ల విజయాన్ని జరుపుకోవడానికి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు రావడం చాలా గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. మీరు డిగ్రీ పట్టాలతో అకాడెమియా సరిహద్దులను దాటి అడుగు పెట్టినప్పుడు వాస్తవ ప్రపంచం కొత్త సవాళ్లను అందిస్తుందని, అవి మీ విద్య సామర్థ్యాన్ని పరీక్షించే క్షణాలుగా మిగులుతాయన్నారు. అదే విధంగా మీకు మద్దతునిచ్చిన మీ కుటుంబం, మీ మార్గదర్శకులు, మీ తోటివారికి మీ కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు.

ఇంజనీర్ అవ్వడం అంటే చిన్న విషయం కాదన్నారు. మీరు ఎప్పుడు యథాతథ స్థితిని ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. మన జీవితంలోని ప్రతి అంశం లోతైన విప్లవానికి లోనవుతోందన్నారు. ప్రతిమూలలో కొత్త ఆవిష్కరణలు వేళ్లూనుకుంటున్నాయి. మనం ఈ కొత్త ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు సమాజంలోని వివిధ రంగాలలో సంభవించే విశేషమైన మార్పులను అభినందించాలి. ఉత్సుకత ఎక్కడికి దారితీస్తుందో దాన్ని అన్వేషించండి, ఈ అన్వేషణకు భారత దేశం కంటే మెరుగైన ప్రదేశం మరొకటి లేదని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మిమ్మల్ని మీరు



కొత్తగా ఆవిష్కరించు కోవాలన్నారు. కొత్త పద్ధతులను అనుసరించడం వల్ల మరింత సులువుగా లక్ష్యాన్ని సాధించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎప్పటి మాదిరిగానే మూస ధోరణిలో వెళ్లకుండా మార్పును స్వాగతించాలన్నారు.

నర్సరావుపేట పార్లమెంట్ సభ్యుడు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పట్టభద్రులవుతున్న మీరందరూ ప్రపంచంపై మీ ముద్ర వేయడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. నేటి స్నాతకోత్సవానికి అతిథులుగా హాజరైన వారందరూ ఒక వ్యక్తి తన జీవిత కాలంలో ఏమి సాధించగలడు అనేదానికి ఉదాహరణలుగా తీసుకోవచ్చున్నారు. జస్టిస్ నరసింహ, వినేష్ ఫోగట్ కథలతో ప్రేరణ పొందాలన్నారు. కలలను సాకారం చేసుకునేందుకు అవిశ్రాంతంగా కృషి చేయాలన్నారు.

కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ , రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, బోర్డు ఆఫ్ మేనేజిమెంట్ సభ్యులు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 25, ఆగస్టు 2024






## అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణికి
# మంత్రి నారా లోకేష్ ఆర్థిక సాయం

**మంగళగిరి, మహానాడు:**
రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణికి రూ.3 లక్షలు అందజేశారు. మాల్టా దేశంలోని జరుగుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలకు భారత దేశం నుంచి మంగళగిరి నియోజకవర్గానికి చెందిన సాదియా అల్మాస్ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మంత్రి నారా లోకేష్‌ను పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ కలిశారు.

చాంపియన్ షిప్‌లో పాల్గొనడానికి ఆర్థిక సాయం చేయాలని అల్మాస్ కోరారు. యూరప్ ఖండంలోని మాల్టాదేశంలో జరిగే అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనాలంటే రూ.3 లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. తమకు అంత ఆర్థిక స్థోమత లేదని ఆమె తెలిపారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ, రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చేలా కృషి చేయాలని, చాంపియన్ షిప్ లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని ఆమెకు భరోసా ఇచ్చారు. వెంటనే ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.3 లక్షలను స్థానిక నాయకుల ద్వారా పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్‌కు అందజేయించారు. అడిగిన వెంటనే సోదరుడిలా ప్రోత్సహిస్తూ రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందజేసిన మంత్రి నారా లోకేష్‌కు సాదియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడారు. సాదియా చదువుతూనే పవర్ లిఫ్టింగ్‌లో ప్రపంచ స్థాయిలో రాణించడం గొప్ప విషయమన్నారు. మాల్టా దేశంలో ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు జరిగే వరల్డ్ సబ్ జూనియర్, జూనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ పోటీలలో సాదియా పాల్గొనడం మంగళగిరి ప్రజలకు గర్వకారణమని అన్నారు.

గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సాదియా ప్రపంచ వ్యాప్తంగా అనేక పోటీలలో పాల్గొని మంగళగిరికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారని కొనియాడారు. మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి, తాడేపల్లిలో రెండు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొమ్మాకుల విజయభాస్కరరావు, సాదియా తండ్రి ఎస్.కె సందాని తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాంత ప్రాతిపదికన సభ్యత్వ నమోదు చేసే పార్టీ బీజేపీ

- **ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్**

**గుంటూరు, మహానాడు:**
సిద్ధాంత ప్రాతిపదికన సభ్యత్వ నమోదు చేసే పార్టీ బీజేపీ అని, సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థాయి కల్పించిన పార్టీ అని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కార్యశాల అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాంప్రదాయ పద్ధతుల్లో గతంలో సభ్యత్వ నమోదు చేసేవాళ్ళం. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానాన్ని



ఉపయోగించి సభ్యత్వ నమోదు చేస్తున్నాం. బీజేపీ సభ్యుల సంఖ్య కొన్ని దేశాల జనాభా తో సమానం.

మిస్డ్ కాల్, నమో యాప్, క్యూఆర్ కోడ్ ద్వారా సభ్యత్వ నమోదు చేస్తున్నాం. 1984లో బీజేపీ నుండి ఇద్దరూ ఎంపీలు గెలిస్తే... కాంగ్రెస్ అవహేళన చేసింది. ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా బీజేపీ ఎదిగింది. బీజేపీ సభ్యత్వాన్ని జిల్లా నాయకులు ఛాలెంజ్‌గా తీసుకోని వీలైనంత ఎక్కువగా చేయాలని కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులకు మన పార్టీ సిద్ధాంతాన్ని తెలియ చేసి, అలాగే యువతను ఎక్కువ మందిని పార్టీ లోకి ఆహ్వానించి బీజేపీ కుటుంబంలోకి సభ్యులుగా చేర్చుకోవాలని అన్నారు.

### బాపట్ల విద్యార్థులకు మెరుగైన వైద్యం

సమావేశ అనంతరం సత్యకుమార్ మీడియాతో మాట్లా




డుతూ... బాపట్ల కేంద్రీయ విద్యాలయం విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిఎంహెచ్వో తో ఆదేశించాను. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉంది. ఈ ఘటనపై వెంటనే స్పందించి వైద్యులకు తగిన ఆదేశాలు ఇచ్చాం. కొత్త మెడికల్ కాలేజ్ ల్లో ఫ్యాకల్టీ సమస్య ఎక్కువ ఉంది. ఎన్ఎంసి కొత్త మెడికల్ కాలేజ్ ల్లో అడ్మిషన్స్ అనుమతి ఇవ్వటం లేదు. అన్ని చర్యలు తీసుకొని అడ్మిషన్స్ వచ్చేలా చేస్తాం.

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోస్తాంధ్ర జోన్ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ వల్లూరు జయప్రకాష్ నారాయణ, జిల్లా ఇంచార్జి రామకృష్ణారెడ్డి, సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ్ పాలపాటి రవికుమార్, సహప్రముఖ్ చెరుకూరి తిరుపతిరావు, జిల్లా సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, టుబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపాటి స్వరూపరాణి, శనక్కాయల అరుణ, పాటిబండ్ల రామకృష్ణ, కొక్కెర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కుమార్ గౌడ్, సుబ్బారావు, ఉమా మహేశ్వ రావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డి బంధువునంటూ భూమిని కబ్జాచేశారు

- **గ్రీవెన్స్‌లో ఓ మహిళ ఫిర్యాదు**
- **భూ కబ్జాలపై పోటెత్తిన అర్జీలు**
- **స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**





**మంగళగిరి, మహానాడు:**
కృష్ణా జిల్లా గన్నవరం మండలం తెంపల్లి గ్రామానికి చెందిన జొన్నలగడ్డ శివలీల మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆమె అర్జీని అందిస్తూ.. తాము కొనుగోలు చేసిన భూమిని వైసీపీ నేతలు కబ్జా చేసి తమను పోలంలోకి వెళ్లనివ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఆ పొలమే ఆధారమని.. పొలం దగ్గరకు వెళితే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆఫీసుకు తమను పిలిచి భయపెట్టారని శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, శాసనమండలి సభ్యులు పర్చూరి అశోక్ బాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, బుచ్చిరాం ప్రసాద్ లకు ఆమె మొరపెట్టుకున్నారు. తమకు న్యాయం చేయాలని ఆమె వేడుకొన్నారు. స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ అర్జీపై అధికారులను ఫోన్ చేసి విచారించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఆమెను ఓదార్చారు. దాంతో పాటు వచ్చిన వినతులపై అధికారులకు ఫోన్లు చేసి సమస్యలు తెలియజేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు వెనువెంటనే కృషి చేయాలని నేతలు కోరారు.

- ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం జూపూడి గ్రామానికి చెందిన సుగుణ విజ్ఞప్తి చేస్తూ.. తమకు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం హెచ్ నిడమానూరు గ్రామంలో వారసత్వంగా వచ్చిన భూమి ఉందని... తన మామగారి మరణాంతరం తన భర్త ఆ భూమికి వారసుడుగా ఉండగా.. ఆ భూమిని జగన్ రెడ్డి బంధువు అని చెప్పుకుంటున్న వైసీపీ నేత నల్లమలపు కృష్ణారెడ్డి( బుల్లెట్ కృష్ణారెడ్డి) కబ్జా చేశాడని... అతనిపై చర్యలు తీసుకోని తమ భూమి తమకు ఇప్పించాలని ఆమె గ్రీవెన్స్ లో వాపోయారు.
- చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పులిచెర్లకు చెందిన ఓ మహిళ నేడు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోద్భలంతో మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి సోదరుడు జగన్నాథరెడ్డితో అధికారులు కుమ్మక్కై తమ భూమిని కొట్టేసేందుకు కుట్రపన్నారని. భూమిలోకి వెళ్లకుండా చేస్తున్నారని.. దానిపై విచారించి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.
- మాచర్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్భలంతో ఆయన బినామీ రామవరపు శంకరమూర్తి మరికొందరు కలిసి వడ్డెర కులస్తులు శ్మశానం కోసం కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేసి 400లకు పైగా సమాధులను ధ్వంసం చేశారని... తిరిగి తమపైనే అక్రమ కేసులు పెట్టి వేధిస్తోన్నారని మాచర్ల నియోజకవర్గం వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులు నేడు గ్రీవెన్స్‌లో మొర పెట్టుకున్నారు.
- బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన పాలడుగు కస్తూరి విజ్ఞప్తి చేస్తూ.. తమకు సంబంధించిన పొలం 5. 81 సెంట్ల భూమిలో 30 అడుగుల మేర మట్టిని తవ్వేసి అక్రమంగా మట్టిని తోలుకు పోయారని.. తమ పొలం జాడ లేకుండా చేశారని... పొలం సరిహద్దులు కొలిచి ఇవ్వాలని సర్వేయర్ ను అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని.. సర్వేయర్ ఫణిపై చర్యలు తీసుకోని తమ భూమిలో మట్టి తవ్వకాలకు కారకులపై చర్యలు తీసుకోవాలని బాధితులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.
- తిరుపతి జిల్లా నాగలాపురం మండలం రాజల కండ్రిగ గ్రామానికి చెందిన దొమ్మరాజు శాంతి విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి మరణాంతరం ఆ ఆస్తి తన తల్లి, తనకు రాకుండా తన తండ్రి సోదరుడులు అడ్డుకుంటున్నారని.. రాత్రుల్లో ఇంటికి వచ్చి చంపుతామని బెదిరిస్తున్నారని ఆమె ఫిర్యాదు చేశారు
- వైసీపీ వాళ్లు తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకొన్నారని దానిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా.. తనపైనే దాడులు చేసి అక్రమ కేసులు పెట్టారని గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామానికి చెందిన వెంకాయమ్మ విన్నవించారు. తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- గత ప్రభుత్వం తమను మోసం చేసిందని.. కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు చెల్లిస్తామని ఒక్క మున్సిపల్ శాఖలో మాత్రమే అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వ వైద్య సంస్థలలో పనిచేస్తున్న పారిశుద్ధ్యం, భద్రతా, చెదపురుగుల నివారణ సిబ్బందిని గాలికొదిలేసిందని.. కనీస వేతనం 16 వేలు ఇస్తామని ఉత్తర్వులు జారీ చేసినా ఇచ్చింది మాత్రం.. ప్రాంతాన్ని బట్టి ఒకచోట రూ. 9వేలు, మరోచోట రూ10 వేలు, ఇంకొన్ని చోట్ల రూ. 12 వేలు మాత్రమే జీతంగా ఇచ్చి తమకు తీవ్ర అన్యాయం చేశారని వారు నేడు గ్రీవెన్స్‌లో లబోదిబోమన్నారు. తమకు కనీస జీతం ఇవ్వాలని వేడుకున్నారు.



- తనకు ప్రభుత్వం ఇచ్చిన పొలాన్ని అక్రమంగా అన్ లైన్ లో తొలగించి సుంకర ప్రసాద్ పేరుపై తహశీల్దార్ మార్చారని.. ఈ అక్రమానికి పాల్పడిన తహశీల్దార్, సుంకర ప్రసాద్‌లపై చర్యలు తీసుకోవాలని శ్రీ కాశినాయన మండలం సావిశెట్టి పల్లె గ్రామ పంచాయతీకి చెందిన మిద్దె నారాయణమ్మ గ్రీవెన్స్‌లో నేతలకు విజ్ఞప్తి చేశారు.
- భూమి హక్కు దారులు ఎవరో వాస్తవికతను వెరిఫై చేయకుండా వ్యవసాయ భూమిని చదరపు గజాల్లో అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసిన గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ త్రినాథ్ రావు, మరియు మచిలీపట్నం జిల్లా రిజిస్ట్రార్‌లపై చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన మూల్పూరి వెంకటలక్ష్మి ఫిర్యాదు చేశారు.
- గుంటూరు జిల్లా కోర్టులో వైసీపీ సానుకూలంగా ఉన్న పీపీలు (పబ్లిక్ ప్రాస్యుకూటర్), ఏపీపీలు, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్లను అక్కడ నుండి మార్చాలని.. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, టీడీపీ నాయకుడు హాజీ హషన్ భాషాలు విజ్ఞప్తి చేశారు.



- అల్లూరి జిల్లాకు చెందిన ఓ మహిళ విజ్ఞప్తి చేస్తూ తన భర్త పాముకాటుకు గురై మరణించారని.. తనకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని.. తాను బీఏ బీఈడీ చదివానని తనకు ఉపాధి అవకాశం కల్పించాలని వేడుకోగా.. వెంటనే ఎమ్మెల్యే ఆ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి ఆమె పరిస్థితిని తెలియజేసి ఉద్యోగం కల్పించాలని ఎమ్మెల్యే కోరారు.
- గత కొన్ని సంవత్సరాల నుండి ఎంపీహెచ్ఏ(ఎం) హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టులకు సంబంధించి ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వడంలేదని.. జాతీయ ప్రమాణాల ఆధారంగా ప్రతి అయిదు వేల మందికి ఒక హెల్త్ అసిస్టెంట్ మేల్ ఉండాలని.. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5000 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తి చేయాలని అన్ ఎంప్లాయి పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) అసోసియేషన్ సభ్యులు గ్రీవెన్స్ అభ్యర్థించారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అవుట్ సోర్సింగ్ నాట్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తూ... వారికి మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలని.. అలాగే మేనిఫెస్టోలో ప్రకటించినట్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు అన్ని ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని.. 62 ఏళ్ళ వరకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.
- తాము టీడీపీకి సానుకూలంగా ఉన్నామని తమ షాపులను అక్రమంగా కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగోలనుకు చెందిన మాదాల శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి విచారణ చేపట్టి నింధితులపై చర్యలు తీసుకోవాలని కోరారు.
- గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో వెలసిన శ్రీ యనమందల సీతారామాంజనేయ స్వామి దేవస్థానానికి 200 ఏళ్ల చరిత్ర ఉందని.. ఈ పురాతన ఆలయ నిర్వహణ కోసం అప్పటి నూజివీడు జమిందర్ వంశీయులు 16 ఎకరాల వ్యవసాయ భూమిని విరాళంగా ఇచ్చారని నూజివీడు జమిందారులు సమకూర్చిన భూమితోనే దేవస్థానం నిర్వహణ జరిగేదని ఆ భూమి నేడు కబ్జాకు గురైందని.. కబ్జాదారుల నుండి ఆ భూమిని విడిపించాలని కంచర్ల ఈశ్వరరావు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.
- అంబాపురం గ్రామ పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అండతో తోడెటి బెంజెమెన్ మరికొంత మంది రౌడీ మూకలు ప్రభుత్వ స్థలాలను కబ్జాచేశారని... వారి ఫోర్జరీ దస్తావేజులను పరిశీలించి నిందితులపై చర్యలు తీసుకోవాలని అంబాపురం గ్రామ సర్పంచ్ సీతయ్య కోరారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 25, ఆగస్టు 2024

# రాజకీయాల్లో సత్యాసత్యాల నిగ్గు తేల్చే వ్యవస్థ ఉండాలి!



భోగాది వేంకట రాయుడు

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నోరేత్తితే చాలు.... అన్నీ అసత్యాలే అంటూ తెలుగుదేశం నాయకులు, ఉపనాయకులు, మీడియా ముందు విరుచుకు పడి పోతుంటారు. అసలు నిజాలు మాట్టాడడం అంటే ఏమిటో ఆయనకు తెలియదు అని కొమ్మారెడ్డి పట్టాభి వంటి మరి కొంతమంది నేతలు చెబుతుంటారు. అయినా సరే, జగన్ ఒక్క శాతం కూడా వెనక్కి తగ్గరు. చెప్పిందే మళ్ళీ మళ్ళీ చెబుతారు. మరొకటి చెప్పడం ఆయనకు కుదరదు, మరి.

అది సత్యమో.... అసత్యమో అనేది ఎదుటివారు నిర్ధారించుకోవాలి గానీ, ఆయన ప్రాబ్లెమ్ కాదు.

ఆయన ఒక్కసారి చెబితే చాలు.... సాక్షి, దాని అనుబంధ మీడియా -వందసార్లు చెప్పినట్టుగా హోరెత్తించేస్తాయి. అయితే, జగన్ చెప్పేవి అసత్యాలా....!?

లేక, ఆయన చెప్పేవన్నీ అసత్యాలే అంటూ తెలుగుదేశం నేతోపనేతలు చెప్పేవి అసత్యాలా?

ఎవరు నిజం చెబుతున్నారో.... చెబుదామని అనుకుంటున్నారో... బ్రహ్మకు కూడా తెలియడం లేదు. ఎందుకంటే..... సమాజం భరించలేని మురుగంతా రాజకీయాల్లోకి కొట్టుకు వచ్చేస్తున్నది. ఎందుకంటే –

రాజకీయాల్లో లెక్కపెట్టుకోలేనంత డబ్బు ఉంది. అనుభవించగలిగినంత అధికారం ఉంది. పోలీసు శాఖపై పెత్తనం ఉంది. ఎవరిమీదైనా దౌర్జన్యం చేయడానికి వీలైనంత వెసులుబాటు ఉంది. అందుకేబీ కేటుగాళ్ళు.... "సూటుకేసు" గాళ్ళు, రేప్ గాళ్ళు, మర్డరిస్టులు, చీటర్లు, లోఫర్లు, డాఫర్లు, జూదర్లు,కబ్జాకోర్లు, కత్తులు... బాంబులు బొడ్లో పెట్టుకుని తిరిగేవారు.... బ్యాంకుల దొంగలు.... రౌడీ షీటర్లు చాలా రకాల క్రిమినల్సులో చాలా మంది ఇప్పుడు రాజకీయాల్లో కనపడుతున్నారు.

అన్ని వ్యాపారాల కంటే... వీరికి ఈ "రాజకీయ వ్యాపారమే " బాగా సూటవుతుందన్నట్టుగా చాలా మంది వ్యవహార శైలి చూసిన వారికి అర్ధమవుతున్నది.

మరి, ప్రజలకు సంబంధించిన ఏ విషయం గురించైనా వీరు నిజాలు ఎందుకు చెబుతారు? ఆ అవసరం ఏముంది? ఒక వేళ చెప్పినా బీ ప్రత్యర్ధి పార్టీలలోని సత్య హరిశ్చంద్రులు .... " అబ్బే... అవన్నీ అబద్దాలే.... " అంటే బీ ఎవరు చెప్పేది సత్యమో, ఎవరు చెప్పేది అసత్యమో తెలుసుకునే మార్గం ప్రజలకు ఏముంది?



తెలుగుదేశం కూటమి అధికారం లోకి వచ్చిన రెండు నెలల్లోనే 36 మందిని హత్య చేశారని వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి – విజయవాడ లోను, ఢిల్లీ లోను 36 సార్లకు తక్కువ లేకుండా చెప్పారు. చచ్చిపోయిన వారి పేర్లు, ఆ సంఘటనల తాలూకు ఎఫ్ ఐ ఆర్ కాపీలు ఇవ్వండి అని ఆంధ్ర హోమ్ మంత్రి అనిత డిమాండ్ చేశారు. ఆ డిమాండ్ పై జగన్ ఏమీ స్పందించలేదు. ఆయన చెప్పింది అసత్యం కాబట్టి, అనిత డిమాండ్ కు స్పందించలేదా..... లేక, ఎందుకులే అనిత తో అని.... స్పందించలేదా అనేది తెలియదు.

ఈ అసత్యాల బెడద మన ఆంధ్ర రాష్ట్రాన్నే కాదు బీమొత్తం దేశాన్నే పట్టి పీడస్తూ ఉంది.

అసలు మన ప్రధాన మంత్రే అబద్దాల పుట్ట అని కాంగ్రెస్ నాయకులు దుమ్మెత్తి పోయని రోజు ఉండదు. అయినా, ఆయన నదురూ బెదురూ లేకుండా.... చెప్పదలుచుకున్నది... ఢిల్లీ లోనే కాదు అమెరికా లోనూ చెప్పేస్తారు. అమెరికా ప్రెసిడెంట్ ను పక్కన పెట్టుకుని వైట్ హౌస్ లోనూ చెప్పేస్తారని కాంగ్రెస్ వారు పరాచికాలు ఆడుతుంటుంటారు.

ఇప్పుడే, రాజకీయాల్లోకి దూసుకువస్తున్న వారి మానసిక స్థితి ఇలా ఉంటే ఇక ముందు ముందు ఎలా ఉంటుందో.... తలుచుకుంటుంటేనే వళ్ళు జలదరిస్తుంటుంది.

మనం ఇప్పుడు ఎన్టీ రామారావు కాలంలో లేము. చంద్రబాబు నాయుడు కాలంలో కూడా లేము. నారా లోకేష్ కాలం లో ఉన్నాం. ఇప్పుడే పరిస్థితులు ఇలా ఉంటే ఇక, చిరంజీవి నారా దైవాన్ష్ ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాజకీయాల పరిస్థితి ఏమిటీ? దైవాన్ష్ కుమారుడు... చిరంజీవి చిన్నారి దైవాన్ష్ ముఖ్యమంత్రి అయ్యేనాటికి, ఈ సమాజం తట్టుకోగలిగిన స్థితిలో రాజకీయాలు ఉంటాయా?

"నిజం " అనేది అప్పటికి పూర్తిగా భూస్థాపితం అయిపోతుందా? నిజం చెప్పిన వారిపై పోలీసులు ఎస్ సీ / ఎస్ టీ కేసులు పెట్టి...ఎఫ్ ఐ ఆర్ లు కూడా నమోదు చేసేస్తారేమో!?

తిలా పాపం... తలా పిడికెడు అన్నట్టుగా గత 50 ఏళ్ళల్లో...ఎవరి పుణ్యం అయితే ఏమిటీగానీ మహా పాప పంకిలం గా తయారైన ఇప్పటి రాజకీయాలనుంచి తమను రక్షించమని తెలుగు ప్రజలు... నారా చంద్రబాబు నాయుడి శరణు జొచ్చారు.

ఆయనకు ఐదు సంవత్సరాల తిరుగులేని సమయం ఇచ్చారు. బయటివారెవరూ ఆయన ప్రభుత్వాన్ని పడగొట్టడానికి అవకాశమే లేనంత మెజారిటీ ఇచ్చారు. ఆ మెజారిటీ చూసే చెప్పొచ్చు.... తెలుగు ప్రజలు వర్తమాన రాజకీయ సరళి చూసి ఎంతగా దడిచిపోయారో...!

ఈ అయిదేళ్లు ఆయన... "క "అంటే "క"."కా" అంటే "కా"!.

అందుకే, రాజకీయాలలో.... మంచినీళ్లు తాగినంత తేలిగ్గా అసత్యాలాడుతూ ప్రజల భావోద్వేగాలతో ఆడుకుందామనుకునే వారి నోళ్లకు తాళాలు వేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచించాలి.

రాజకీయాలలో బాధ్యత కలిగిన స్థానాలలో ఉన్నవారు, వారితో పాటు మీడియా వారు... తమ రాజకీయ ప్రత్యర్థుల పై ప్రచారం చేసే అసత్యాలకు 'చెక్ ' పెట్టడానికిచట్ట బద్ధమైన ఒక " జ్యుడీసియల్ అకౌంటుబిలిటీ కమిషన్ " ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, లేదా- ఏదైనా హై కోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో ఒక అత్యున్నత స్థాయి కమిషన్ ను ముగ్గురు, నలుగురు సభ్యులతో ఏర్పాటు చేయడంతో పాటు లోకాయుక్త కు ఉన్నట్టు సొంత పోలీసు బలగాన్ని ఏర్పాటు చేయాలి. ఈ కమిషన్ సభ్యులకు అయిదేళ్ల పదవీ కాలం, హై కోర్టు జడ్జిల జీత భత్యాలు, ప్రజాప్రతినిధుల కోర్టు అధికారాలు కల్పించాలి.

రాజకీయాల్లో ఉన్నవారు ప్రత్యర్థులపై అసత్యారోపణలు చేస్తే ఈ "జ్యుడిసియల్ ఏకౌంటబిలిటీ కమిషన్".... ఆ ఆరోపణల్లోని నిజానిజాలు నిగ్గు తేలుస్తుంది. నాయకులు.... తమ నోటి తుపరను జనం మీదకు చిలకరించి బురదలో పొర్లాడే జంతువులు దులుపుకు తిరగినట్టు దులపరించుకుని తిరగడం అప్పుడు కుదరదు. ఫలితం గా రాజకీయాలలో ఎంతో కొంత శబ్ద కాలుష్యం తగ్గుతుంది.

ఈ అసత్యాలతో పాటు ఆ నాయకుడు అంత తిన్నాడు, ఈ నాయకుడు ఇంత తిన్నాడు అనే " వైల్డ్ ఎలిగేషన్స్ " కు కూడా తెరపడుతుంది. ఈ ఆరోపణలను కూడా అసత్యాల కేటగిరీ గా పరిగణించి, "జ్యుడిసియల్ కమిషన్" నోటీసులు జారీ చేస్తుంది. ఆరోపణలు చేసినవారి మీదనే, రుజువు చేయాల్సిన బాధ్యత ఉంటుంది కనుక, పబ్లిక్ లైఫ్లో ఆరోపణల శబ్ద కాలుష్యం కొంత తగ్గుతుంది.

చంద్రబాబు నాయుడు ఒక ప్రత్యేకమైన రాజకీయ పరిస్థితుల్లో రాష్ట్రం లో అధికారం చేపట్టారు.

పౌర జీవనం అనే డ్రెయిన్ లో రాజకీయ కాలుష్యం అనే గుర్రపుడెక్క ఆకును తొలగించడం పై దృష్టి పెట్టకుండా "నేను అన్ని క్యూసెక్కుల డ్రైనేజి నీరు పంట పొలాల నుంచి బయటకు వదులుతా.... ఇన్ని క్యూసెక్కుల డ్రైనేజి నీరు వదులుతా... ఇన్ని లక్షల టన్నుల ధాన్యం పండిస్తా.... ప్రతి మంగళవారం కాలువను సందర్శిస్తా. రైతే దేశానికి వెన్నెముక. తెలుగువారి ఆత్మగౌరవం కోసమే ఎన్ టీ ఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. ఎవరైనా కాలువకు గండి కొడితే.... ఖబడ్దార్, తోకలు కత్తిరిస్తా...." అంటూ హెచ్చరికలు చేస్తే, ఆ డ్రైనేజి కాలువలో... పొలాల్లోని మురికి నీరు పారదు. ముందు, కాలువలో పూడుకుపోయిన గుర్రపు డెక్క ఆకును తొలగింపుచేస్తేనే , నీరు పారుతుంది. ఇందుకోసం, ఆయన ఏ మురుగు కాలువనూ సందర్శించాల్సిన పని లేదు. రైతులను పరామర్శించాల్సిన పని లేదు. సచివాలయం లో కూర్చుని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి చెబితే బీ అన్ని కాలువల్లోని గుర్రపు డెక్క ఆకు వారం రోజుల్లో మాయమై పోతుంది.

అలాగే, అసత్యాల ఆరోపణలతో కుళ్ళు కంపు కొడుతున్న రాజకీయాల క్షాళనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడుం బిగించాలని జనం కోరుకుంటున్నారు. అందుకే ఆయన ఈ "మురికి నిర్మూలనా" కార్యక్రమంపై దృష్టి పెట్టాలి. సమాజం లో సోషల్ యాక్టివిస్టులు, న్యాయవాదులు, అధ్యాపకులు, రిటైర్డ్ న్యాయ మూర్తులు, జర్నలిస్టులు, మహిళా సంఘాల నేతలు, వైద్యులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు మొదలైన స్టేక్ హోల్డర్స్తో... ఉత్తరాంధ్ర, కోస్తా ఆంధ్ర, రాయలసీమ లో మూడు ప్రాంతీయ సమావేశాలు నిర్వహించి సూచనలు తీసుకోవాలి. ఒక చట్టబద్ధమైన "అకౌంటబిలిటీ జ్యూడిసియల్ కమిషన్"ను ఉనికిలోకి తీసుకురావాలి. రాజకీయ క్షాళన దిశగా బలమైన చర్యలు తీసుకున్న నేతగా చంద్రబాబు నాయుడు ప్రజలకు కనిపించాలి. అప్పుడు ఆయన తెలుగువారి రాజకీయ చరిత్ర గమనంలో నిలిచిపోతారు.

ఆయన.... తన సమయాన్ని -పాలనకు సగం, క్షాళనకు సగం కేటాయించుకోవాలి.

ఆయన అధికారం లోకి వచ్చిన సమయ, సందర్భాలను... ఒక "సంక్షోభం"గా తెలుగు దేశాధినేత గుర్తించాలి. ఎంతో మానసిక సంక్షోభానికి ఓటర్లు గురైతే తప్ప, జగన్ కు పదకొండు స్థానాలే ఇవ్వరు.

సంక్షోభాలలోనుంచే అవకాశాలను అందిపుచ్చుకుంటాను అని చంద్రబాబు అనేక సార్లు చెప్పారు.

అందుకే, ఈ సంక్షోభాన్ని ఆయన ఒక అవకాశంగా తీసుకోని నియామకాల జాతరను కొంతకాలం వాయిదా వేసి , రాజకీయ క్షాళన కు నడుం బిగించాలి.

నామినేటెడ్ పోస్టల భర్తీ అనేది.... ఒక " థాంక్ లెస్ " జాబ్. ఒకరికి ఇస్తే పది మంది కుపితులవుతారు. పది మంది పొగిడితే, వందమంది నొసలు చిట్లిస్తారు. ఎదురుగా స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టుకుని బీ ఇప్పుడు నామినేటెడ్ పదవులకు తొందర ఏముంది.? వాటి బదులు రాజకీయాలలో గుణాత్మక మార్పుకు దోహదపడే సంస్కరణలపై దృష్టి సారించాలి. ఇప్పుడు పదవులు పొందేవారి వల్ల వంద ఓట్లు తెలుగు దేశం కూటమికి అదనంగా రావు. ఒక వంద ఓట్లు పోవు.

ఓట్లు వచ్చినా.... పోయినా చంద్రబాబు వల్లనే తప్ప మిగిలిన వారంతా నిమిత్త మాత్రులే. రాజకీయాల్లో, నైతిక విలువల పునరుద్ధరణ దిశగా చంద్రబాబు అలోచించకపోతే "చంద్రబాబూ అలాటి వారే లే " అన్న పబ్లిక్ పెర్సెప్షన్ జనం లో ఏర్పడుతుంది.



# అక్కినేని వాదన అబద్ధం

హైదరాబాద్,మహానాడు: బీఆర్ఎస్-వైసీపీలకు ఇష్టుడైన నటుడు-నిర్మాత-స్టుడియో అధినేత అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్- కన్వెన్షన్ కూల్చివేత సినీ-రాజకీయ రంగాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. అక్కినేనికి చెందిన ఈ కట్టడాలను హైడ్రా నేలమట్టం చేసింది. దానిపై నాగార్జున అభ్యంతరం వ్యక్తం చేశారు. హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ, నోటీసులివ్వకుండా ఎలా కూల్చివేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హైకోర్టులో లంచ్మోషన్ పిటిషన్ వేసిన నాగార్జునకు ఊరట లభించింది. కూల్చివేతలు చేపట్టవద్దని న్యాయస్థానం ఆదేశించింది. అయితే అప్పటికే నాగార్జున కట్టడాలను హైడ్రా పూర్తిస్థాయిలో నేలమట్టం చేయడం జరిగిపోయింది.

ఈ నేపథ్యంలో హైడ్రా చీఫ్ రంగనాథ్.. నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేతకు సంబంధించిన వాస్తవాలను ప్రకటన రూపంలో విడుదల చేశారు. అసలు 'ఎన్'పై హైకోర్టు స్టే ఇవ్వలేదని, మూడున్నర ఎకరాల తమ్మిడికుంట చెరువును కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని వెల్లడించారు. తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు కూల్చివేతలు జరిపామన్నారు.

ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై రంగనాథ్ ఇంకా ఏమన్నారంటే.. హైదరాబాద్లోని తమ్మిడికుంట చెరువు, ఖానామెట్ గ్రామం, మాదాపూర్లోని ఎఫ్టిఎల్/బఫర్ జోన్లలో హైడ్రా, జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ ఇరిగేషన్.. రెవెన్యూ శాఖల అధికారులు ఆక్రమణలను తొలగించారు. తొలగించబడిన అనేక అనధికార నిర్మాణాలలో ఎన్ - కన్వెన్షన్ కూడా ఒకటి. చట్ట ప్రకారమే ఎన్ కన్వెన్షన్ కూల్చివేశాం.

హైకోర్టు స్టే ఇవ్వడం పూర్తిగా అవాస్తవం. ఎన్ కన్వెన్షన్పై ఎలాంటి స్టే లేదు. ఎఫ్టీఎల్లో కట్టడాలు ఉన్నందుకే కూల్చివేశాం. చెరువును పూర్తిగా కబ్జా చేసి నిర్మాణాలు చేశారు. ఎన్ కన్వెన్షన్ రిక్వెస్ట్ను గతంలోనే అధికారులు తిరస్క రించారు. ఎన్ కన్వెన్షన్లో పూర్తిగా కట్టడాలను నేలమట్టం చేశాం.

2014లో హెచ్ఎండీఏ తమ్మిడికుంట సరస్సు పూర్తి ట్యాంక్ స్థాయి (ఎఫ్టీఎల్)/బఫర్ జోన్లకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్ను విడుదల చేసింది. 2016లో తుది నోటిఫికేషన్ జారీ చేయబడింది. 2014లో ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్-కన్వెన్షన్ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. ఎఫ్టిఎల్ నిర్ధారణకు సంబంధించి చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలని హైకోర్టు ఆదేశించింది.

దీని ప్రకారం పిటిషనర్ ఎన్ కన్వెన్షన్ సమక్షంలో ఎఫ్టీఎల్ సర్వే నిర్వహించబడింది.. సర్వే నివేదిక వారికి తెలియజేయబడింది. ఆ తర్వాత ఎన్ కన్వెన్షన్ మియాపూర్ అడిల్ను సంప్రదించింది. 2017లో సర్వే నివేదికపై జిల్లా జడ్జి కోర్టు.. ఈ కేసు పెండింగ్లో ఉంది. ఏ కోర్టు నుండి ఎటువంటి స్టే ఉత్తర్వులు లేవు.

ఎన్ కన్వెన్షన్ బఫర్ జోన్లలో నిర్మించిన అనధికారిక నిర్మాణాల ద్వారా సిస్టమ్స్, ప్రాసెస్ను స్పష్టంగా తారుమారు చేస్తోంది. వారి వాణిజ్య కార్యకలాపాలను కొనసాగిస్తోంది. ఎకరా 12 గుంటలను ఆక్రమించిన ఎన్ కన్వెన్షన్, 2 బఫర్ జోన్లో ఎకరాల 18 గుంటలు, అనధికారిక నిర్మాణాలను పెంచారు. ఈ కన్వెన్షన్కు జీహెచ్ఎంసీ ఎటువంటి అనుమతి ఇవ్వలేదు. తమ్మిడికుంట చెరువు, చుట్టుపక్కల మాదాపూర్,



హైటెక్స్ పరిసర ప్రాంతాలను అనుసంధానించే నాలాలలో తనిఖీలు చేయని ఆక్రమణల కారణంగా, తీవ్ర నీటి ఎద్దడి సమస్యలను ఎదుర్కొంటున్నారు.

నీటి నిల్వ సామర్థ్యం 50-60% మేర కుంచించుకు పోవడంతో తమ్మిడికుంట చెరువు దిగువ ప్రాంతాలు నిత్యం భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ముంపునకు గురవుతున్నాయి. దిగువ, మధ్యతరగతి ప్రజలకు చెందిన అనేక ఇళ్ళు ఈ దిగువ ప్రాంతాలలో మునిగిపోతున్నాయి. ఫలితంగా వారికి తీవ్ర ఆస్తి నష్టం జరుగుతోంది.

నిర్ణీత ప్రక్రియను అనుసరించి, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఈరోజు ఉదయం తమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు. తెలంగాణ హైకోర్టు ఈరోజు మధ్యాహ్నం మధ్యంతర స్టే ఇచ్చింది.

# మన్మథ లీల.. వై'కామ' గోల!

(మొదటిపేజీ తరువాయి..)

గోరంట్ల మాధవ్ను ఆదర్శంగా తీసుకుంటున్న నేతల సంఖ్య పెరుగుతోందా? చివరాఖరకు వైకాపా పేరు తొలగించి.. వైకామ పార్టీ, లేదా వై'కామంధుల' పార్టీగా మార్చేసి.. కామాంధులందరికీ పదవుల పట్టాభిషేకం చేస్తారా?.. ఇదీ ఇప్పుడు రసికరాజులు, రసిక శిఖామణులు, మన్మథరాజులు, శృంగారశ్రేష్ఠులతో వై'కామ' పార్టీగా రూపాంతరం చెందుతున్న వైకాపాలో జరుగుతున్న 'హాట్' టాపిక్.

నా మన్మథరాజా
నీకై వేచెను రోజా
వడిలో చేర్చుకో రాజా
మన్మథరాజా.. మన్మథరాజా .. కన్నెమనసే గిల్లొద్దు
దోపిడీచేసే చూపులతోటి చుట్టుకొలతే చూడొద్దు
నా పచ్చి నరాలపై కచ్చి పెదాలతో కిచ్చు కిచ్చు ముద్దు పెట్టొద్దు.. నా కొత్త వయసునే మత్తు సరస్సుగా చేసి ఈత కొట్టొద్దు మన్మథరాజా..



-'దొంగ దొంగది' సినిమాలోని ఈ పాట, ఇప్పుడు వైకాపా నేతల సెల్ఫోన్లకు రింగ్టోన్గా వినిపిస్తోందట. వైకాపాలోని రసికరాజులంతా ఆ పాటను మహా ఎంజాయ్ చేస్తున్నారట. అలా ఆ పాటనుంచి స్ఫూర్తిపొందుతున్న వారంతా, ఇప్పుడు ప్రాక్టికల్స్లో పడి తాము ఇరుక్కుపోయి, పార్టీని అడ్డంగా ఇరికించేస్తుంటే.. అసలు ఇలాంటి కామాంధుల పార్టీలో కొనసాగడం అవసరమా? అని మహిళా శ్రేణులు మల్లగుల్లాలు పడుతున్నారట.

జగనన్న సారథ్యంలోని వైకాపాలో.. మహిళలను ఉద్ధరించే జాతిరత్నాలు తవ్వేకొద్దీ వెలుగుచూస్తున్నారు. ఒకరిని మించి మరొక మహిళోద్ధారకులు తన్నుకుంటూ పైకొస్తున్నారు. ఒక విజయసాయిరెడ్డి, అవంతి శ్రీనివాస్, అంబటి.. మరో గోరంట్ల మాధవ్, దువ్వాడ శ్రీనివాస్.. ఇంకో టీటీడీ మాజీ చైర్మన్ పెద్దా'రెడ్డి'.. అధికారంలో ఉన్నప్పుడు 'సకల' కళా వల్లభుడిగా పేరున్న ఓ రెడ్డిగారి 'చిలకల' చప్పుళ్లు, గుంటూరు జిల్లా వారికే కాదు. రాష్ట్రంలోని వైకాపేయులందరికీ ఎరుకేనట. ఇప్పుడు లేటయినా, లేటెస్టుగా ఎమ్మెల్సీ అనంతబాబు. వీరి శృంగారనైషధం చూడలేక పాపం వైకాపా మహిళా శ్రేణులు చచ్చిపోతుంటే.. ఇలాంటి తమ్ముళ్లకు అన్నయ్యనయినందుకు జగనన్న గర్వపడుతున్నారట.

తన ప్రియురాలికి సెల్ఫోన్ వీడియోలో అంగప్రదర్శన చేసిన గోరంట్ల మాధవ్ యవ్వారం, సోషల్మీడియాలో లక్షల వ్యూస్కు చేరింది. ఆఫ్టరాల్ సీఐగా పనిచేసిన మాధవ్ అంగ ప్రదర్శనకే లక్షల వ్యూస్ వస్తే... ఎమ్మెల్సీని, అందునా ఒక దళితుడిని మర్డర్ చేసి అతగాడి ఇంటికే డెడ్బాడీ పార్శిల్ చేసిన తన అంగ ప్రదర్శనకు, ఇంకెన్ని కోట్ల వ్యూస్ రావాలన్న పట్టుదలే, అనంతబాబును ఇప్పుడు 'ఈ స్థాయికి ఎదిగేలా' చేసింది. అందుకే అనంతబాబు అంగప్రదర్శనకు కోట్లాది వ్యూస్లు వచ్చి, జగనన్న గర్వపడేలా చేసింది. నిజంగా అనంతబాబు వంటి ఆణిముత్యాలు ఎంతమందికి లభిస్తారు? అలాంటి జాతిరత్నమైన తమ్ముడు దొరకడం జగనన్న పూర్వజన్మ సుకృతమే కదా? జెరూసెలం వెళ్లకుండానే ఫ్రీగా లభిస్తున్న పుణ్యంతో తాడేపల్లి పుచ్చిపోయిందట.

వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు విజయవాడలో ఒక వైసీపీ మహిళా నేతకు, ఫ్యాంటు జిప్పు తీసి చేసిన అంగ ప్రదర్శన.. వైకాపాను వై'కామ'పార్టీగా మార్చేసింది. ఇప్పటికే శ్రీరెడ్డి, విజయసాయి, అవంతి, అంబటి, మాధవ్, దువ్వాడ నిర్వాకాలతో గబ్బుపట్టిన వైసీపీని.. సోషల్మీడియా సైన్యం.. వై'కామ పార్టీ', యువజన సెక్సీ రసిక కామాంధుల పార్టీ అంటూ చెడుగుడు ఆడుకుంటోంది. లేటెస్టుగా తెరపైకి వచ్చిన ఎమ్మెల్సీ అనంతబాబు కామకేళి, జగన్ పరువును అడ్డంగా రోడ్డునపడేసింది.

అయితే విజయవాడకు చెందిన ఆ వైసీపీ మహిళా నేతనే, ఎమ్మెల్సీ అనంతబాబుకు హానీట్రాప్ వేసిందన్నది ఒక ప్రచారం. బెజవాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టికెట్ ఇప్పించడమే కాకుండా, ఆమె గెలుపు కోసం లక్షలు సమర్పించుకున్న అనంతబాబు జేబును, సదరు మహిళా నేత పూర్తిగా కొల్లగొట్టిందన్నది మరో టాక్. ఆ తర్వాత కూడా ఎమ్మెల్సీ బాబు సదరు మహిళానేతకు నిరంతరం 'సమర్పించుకుంటున్నారట'. అయినా సం'తృప్తి' చెందని ఆమె.. ఎమ్మెల్సీ రాసలీల వీడియోను లీక్ చేసిందన్నది వై'కామే'యుల ఉవాచ.

ఈ వీడియో సోషల్మీడియాలో లీకైన పుణ్యాన.. ఆ పార్టీ అగ్రనేతల 'పాత రసిక పురాణాలు' మళ్లీ చర్చలోకి వచ్చేందుకు కారణమయింది. అనంతబాబు వీడియోతో జగన్ను ఫుట్బాల్ ఆడేసుకుంటున్న టీడీపీ సోషల్మీడియా సైన్యం, వైకాపాను నైతికంగా ఇంకా గబ్బు పట్టిస్తోంది. అనంతబాబు గతంలో మాట్లాడిన వీడియోలను, జగన్ ప్రసంగానికి జతచేర్చి జనంలోకి వదలిన 'కామా'స్త్రం మర్యాదస్తుల పక్కలో రచ్చ చేస్తోంది. మరి జగనన్న ఈ రసికరాజులను వదిలించుకుంటారా? లేక 'మీ రసికారాధనకు నా వందనమ'ని, పదవులిచ్చి పెద్దపీట వేస్తారో చూడాలి!

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 25, ఆగస్టు 2024



## రాజాసాబ్ షూటింగ్ ఇలా..!

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా బ్యాక్ టు బ్యాక్ సలార్, కల్కి సినిమాలతో విజయాలను సొంతం చేసుకున్నాడు. ఆ రెండు సినిమాలు భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజా సాబ్ సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా సినిమా ఉంటుంది అనే నమ్మకంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ లుక్ చూసిన తర్వాత చాలా మంది కూడా ఇది మరో విజయాన్ని ఆయనకు కట్టబెట్టడం ఖాయం అంటూ ధీమాతో ఉన్నారు. మొన్నటి వరకు టైం ఉన్నప్పుడు మాత్రమే రాజాసాబ్ కి డేట్లు ఇస్తూ వచ్చిన ప్రభాస్ ఇప్పుడు రెగ్యులర్ గా షూటింగ్ లో పాల్గొంటున్నట్లుగా సమాచారం అందుతోంది. ప్రభాస్ రాజాసాబ్ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో జరుగుతోంది. 38 వేల చదరపు అడుగుల భారీ సెట్టింగ్ ను ఈ సినిమా కోసం ఏర్పాటు చేయడం జరిగిందట. ఆ సెట్టింగ్ లో ఏర్పాటు చేసిన ఒక గ్రీన్ మ్యాట్ కి అవతల వైపు ప్రభాస్ ఉన్న ఫోటోలను కొందరు తీసి వాటిని సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాజాసాబ్ సినిమా షూటింగ్ ను ఈ ఏడాది చివరి వరకు పూర్తి చేసే విధంగా దర్శకుడు మారుతి ప్లాన్ చేస్తున్నాడు అంటూ చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. వచ్చే సమ్మర్ లో ఈ సినిమాను విడుదల చేస్తారని సమాచారం అందుతోంది. ఏప్రిల్ 10న ఈ సినిమా ను విడుదల చేయాలని మారుతి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు.


సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో హీరోయిన్స్ గా ముగ్గురు ముద్దుగుమ్మలు నటిస్తున్నారు. ఇటీవలే విడుదల అయిన గ్లిమ్స్ కి మంచి రెస్పాన్స్ దక్కింది. సితార బిగ్ అప్డేట్! ప్రభాస్ రాజాసాబ్ సినిమాతో పాటు కల్కి 2, సలార్ 2 ఇంకా స్పిరిట్ సినిమాల్లో నటిస్తున్నాడు.



## సీతారాం సిత్రాలు ట్రైలర్ లాంచ్

లక్ష్మణ మూర్తి రతన, భ్రమరాంబిక తూటిక ప్రధాన పాత్రల్లో రైజింగ్ హాండ్స్ ప్రొడక్షన్స్ పి. పార్ధసారథి, డి. నాగేంద్ర రెడ్డి, కృష్ణ చంద్ర విజయబట్టు నిర్మాతలుగా డి. నాగ శశిధర్ రెడ్డి దర్శకత్వంలో వస్తున్న సినిమా సీతారాం సిత్రాలు. ఈ సినిమా గ్రాండ్ ట్రైలర్ లాంచ్ నేడు ఆకాష్ జగన్నాథ్ గారి చేతుల మీదుగా జరిగింది. ఈ సినిమా ఈనెల 30న బ్రహ్మాండంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ : తెలుగు ప్రేక్షకులు సినిమా నచ్చితే తమ భుజాల పైన వేసుకుని ముందుకు తీసుకెళ్తారు. ప్రతి ఇండస్ట్రీ కూడా మన తెలుగు ప్రేక్షకుల వైపే చూస్తుంది. సినిమా బాగుంటే పెద్ద విజయాన్ని అందిస్తారు. ఈ సినిమా కూడా అందరూ చూసి ఆదరించి పెద్ద విజయాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.నిర్మాతలు మాట్లాడుతూ : సీతారాం సిత్రాలు లో పనిచేసిన ప్రతి ఒక్కరు ఇది తమ సొంత సినిమా లాగా కష్టపడి పని చేశారు. ఈ సినిమా డిజిటల్ గా ట్రైలర్ లాంచ్ చేసిన డైరెక్టర్ మారుతి గారికి, రెండు పాటల్ని విడుదల చేసిన హీరో విశ్వక్సేన్ గారికి, హీరో సందీప్ కిషన్ గారికి కృతజ్ఞతలు. చిన్న సినిమా అయిన సపోర్ట్ ఇస్తున్న హీరో కార్తికేయ గారికి కృతజ్ఞతలు. ట్రైలర్ లాంచ్ చేసి మమల్ని సపోర్ట్ చేస్తున్న ఆకాష్ జగన్నాథ్ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. ప్రేక్షకులు అందరూ ఈ చిన్న సినిమాని ఆదరించి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.


## సామ్ న్యూ లుక్



స్టార్ హీరోయిన్ సమంత.. ఈ మధ్య వార్తల్లో బాగా నిలుస్తోంది. మయోసైటిస్ బారిన పడ్డ తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఆమెను మళ్లీ సిల్వర్ స్క్రీన్ పై చూసేందుకు అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అయితే అమ్మడు ఎప్పుడో పూర్తి చేసిన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ మరికొద్ది రోజుల్లో స్ట్రీమింగ్ కానుంది. తన బ్యానర్ పై ఓ సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. మరిన్ని ప్రాజెక్టుల విషయంలో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది సమంత. తన ఫ్యాన్స్ కోసం ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసుకుంటోంది. హెల్త్ కు సంబంధించిన పలు విషయాలు పోస్ట్ చేస్తుంటుంది. అదే సమయంలో ఈ మధ్య ఓ స్పెషల్ అప్డేట్ అని చెప్పి.. పికిల్ బాల్ లీగ్‌లో చెన్నై ఫ్రాంచైజీని కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. అప్పుడు సామ్.. డెనిమ్ జీన్స్, బ్లాక్ కలర్ పోలో టీ షర్ట్ లో కాస్త ఫిట్ గా కనిపించింది. కానీ ఆమె బాగా సన్నబడిందని నెటిజన్లు కామెంట్స్ పెట్టారుఇటీవల ముంబైలో జరిగిన అనామికా ఖన్నా X H&M కలెక్షన్ లాంచ్ ఈవెంట్ లో బ్లాక్ కలర్ డ్రెస్ లో సమంత తళుక్కుమంది. ఫాబ్రిక్ పెయింట్ డిజైన్ డ్రెస్ అదిరిపోయినా.. సామ్ పిక్స్ చూసి మాత్రం షాకయ్యామని ఫ్యాన్స్ చెబుతున్నారు. పూర్తిగా ఆమె మారిపోయినట్లు కనిపిస్తోందని అంటున్నారు. అదేంటి ఎందుకు అలా అయిపోయిందని కామెంట్స్ పెడుతున్నారు. ఒక్కసారిగా బాగా వెయిట్ తగ్గడం చూస్తుంటే షాకింగ్ గా ఉందని అంటున్నారు. సామ్ ఫేస్ లో అప్పటి గ్లో కనిపించడం లేదని చెబుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు. పర్సనల్ రీజన్ వల్ల సన్నబడిందా, లేక మయోసైటిస్ చికిత్సలో భాగంగా స్లిమ్ అయిందా అని అనుమానపడుతున్నారు.

## అమరన్ తెలుగు థియేట్రికల్ హక్కులను పొందిన శ్రేష్ఠ్ మూవీస్

కమల్ హాసన్‌కు చెందిన ఆర్‌కెఎఫ్ఐ & సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, శివకార్తికేయన్, రాజ్‌కుమార్ పెరియ సామిల అమరన్ తెలుగు థియేట్రికల్ హక్కులను సుధాకర్ రెడ్డి, నిఖిత రెడ్డి యొక్క శ్రేష్ఠ్ మూవీస్ పొందారు. ప్రిన్స్ శివకార్తికేయన్ ద్విబాషా యాక్షన్ చిత్రం అమరన్. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి రచన, దర్శకత్వం వహించారు, ఉలగనాయగన్ కమల్ హాసన్, మిస్టర్.ఆర్. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ దీపావళి అక్టోబర్ 31న చిత్రం థియేటర్‌లలో విడుదలకు సిద్ధంగా ఉంది. కాగా, హీరో నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, అతని సోదరి నిఖితారెడ్డి ఈ సినిమా ఏపీ, టీఎస్‌ల థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్ ద్వారా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సెన్సేషనల్ హిట్ విక్రమ్ తర్వాత కమల్ హాసన్ ప్రొడక్షన్ హౌస్‌తో శ్రేష్ఠ్ మూవీస్‌కి ఇది రెండవ చిత్రం కావడం విశేషం. విక్రమ్ చిత్రం సమయంలో చేసిన ప్రమోషన్లు, భారీ విడుదల




కోసం సుధాకర్ రెడ్డి చేసిన ప్రయత్నాన్ని కమల్ హాసన్ తన సంతృప్తిని వ్యక్తం చేశారు.

## "బంపర్" ట్రైలర్ ఆవిష్కరించిన చిత్ర యూనిట్

తమిళంలో 2023న విడుదలై విజయవంతమైన బంపర్ సినిమా తెలుగులో రాబోతుంది. బంపర్ అనే టైటిల్ కేరళ లాటరీ నేపథ్యంగా రూపొందింది. బంపర్ చిత్రంలో వెట్రి, శివాని నారాయణన్ ప్రధాన పాత్రలు పోషించగా, హరీష్ పేరడి, జి. పి. ముత్తు, తంగదురై, కవితా భారతి సహాయక పాత్రలు పోషించారు. M. సెల్వకుమార్ రచన, దర్శకత్వం వహించబడిన ఈ చిత్రం థ్రిల్లర్ తో కూడిన ఎంటర్ టైన్ మెంట్ చిత్రంగా పేరుతెచ్చుకుంది.

ఈ చిత్రం తెలుగు ట్రైలర్ ఆవిష్కరణ, టీజర్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించింది.

ఈ చిత్ర ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. స్నేహితులతో కలిసి అయ్యప్పమాల వేసుకుని కేరళ వెళ్ళిన ఓ యువకుడికి అక్కడ కొన్న లాటరీ టిక్కెట్ కు ప్రైజ్ మనీ వస్తుంది. దాన్ని చేజిక్కించుకునేందుకు అతను పడ్డ కష్టాలు, స్నేహితులతో ఇబ్బందులు అనేవి ఎంటర్ టైన్ మెంట్ లో చూపిస్తూ ఓ థ్రిల్లర్ అంశాన్ని జోడించిన ఈ చిత్ర ట్రైలర్ ఆద్యంతం ఆసక్తి రేపుతూ ప్రేక్షకులను ఆకర్షించింది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ నెలలో తెలుగులో విడుదల చేయనున్నామని చిత్రయూనిట్ పేర్కొంది. తపురం, ఎరుమేలి, శబరిమలలో చిత్రీకరించారు.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144